RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :182 | ఆదివారం అక్టోబర్ 25, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

పోలీసుల నోటీసులు..

సంతకం చేయను?: నేహా బోరా



దిల్లీ: శాంతియుతంగా నడుచుకుంటానని రూ.10 వేల పూచీకత్తు సమర్పిస్తూ.. ఒప్పందంపై సంతకాలు చేసేందుకు భారత విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా నిరాకరించారు. ఎవరి శాంతిని కాపాడాలని అడుగుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను దిల్లీ హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో.. ఆమె ఇవాళ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (ఎస్ఈఎం) ఎదుట హాజరయ్యారు. శాంతికి భంగం కలిగే అవకాశం ఉందంటూ పోలీసులు చేసిన ఆరోపణలపై సమాధానం ఇవ్వాలని మెజిస్ట్రేట్ ఆమెను కోరారు. అంతేకాకుండా ఆమె కౌన్సిలింగ్‌కు సంబంధించిన పత్రాలను సమర్పించాలని పోలీసులకు సూచించారు. తదుపరి విచారణను అక్టోబర్ 29కి వాయిదా వేశారు. అంతకుముందు నేహా బోరా మీడియాతో మాట్లాడారు. శాంతియుతంగా నిరసనలు చేపట్టడం ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తే.. శాంతిభద్రతలకు ముప్పుగా ఎలా పరిగణిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించపోతే.. మనం ఎవరి శాంతిని కోరుకుంటున్నట్లు అని ఆమె నిలదీశారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం, అసమ్మతి తెలపడంలో తప్పేముందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తే.. అది శాంతికి ముప్పు అని ముద్రవేసేలా వ్యవహరించవద్దని పోలీసులకు ఆమె హితవు పలికారు.

ఏపీ బ్రాండ్‌పై

ఆందోళన కలిగించేలా జగన్ చర్యలు



- రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఒకప్పుడు బాహ్య శక్తుల నుంచి వచ్చేదని సీఎం చంద్రబాబు అన్నారు.
- ఇప్పుడు ఆ సమస్య ఓ రాజకీయ పార్టీ నుంచి వస్తోందని విమర్శించారు.
- నేతలు నేరాలు చేస్తూ.. శాంతి భద్రతల సమస్యలు సృష్టించిన రాష్ట్రాలు అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు.

2లో..

కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు

మ్యాచ్ ఫిక్సింగ్

ఎంపీ రఘునందన్ రావు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు చేసుకోవడం ఆపేసి గ్రామాల్లో సోలార్ పానెళ్లను ఏర్పాటు చేస్తే.. కనీసం వచ్చే సంవత్సరం అయినా కరెంట్ కోతలు ఉండవని.. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సెక్రటేరియట్‌లో సీఎం లిఫ్ట్, ఇంట్లో ఏసీ కూడా పనిచేయని పరిస్థితి వస్తోందని ఎంపీ రఘునందన రావు హెచ్చరించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని..



2లో..

ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని చింతకాని మండలం కొదుమూరులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాలు తగ్గి, నీటి వనరులు ఎండిపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని కాపాడుకోవాలని.. వాటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని కోరారు. పశువులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా చూడాలని, ఆహార పదార్థాల కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కరోనా సమయంలో సమష్టిగా స్పందించినట్టే.. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కూడా ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు.



ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ

- ఉపాధి హామీ పనులు, జల సంరక్షణకు ప్రాధాన్యం: మంత్రి సీతక్క
- 370 పనులకు ప్రాధాన్యం.. నవంబర్ 1 నుంచి పనుల ప్రారంభం



2లో..

మాజీ మంత్రి బొత్స సోదరుడి కుమారుడి నామినేషన్ తిరస్కరణ

విజయనగరం: మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సోదరుడి కుమారుడు చైతన్య(దీశేయి జఫ్ఝుఱ్ఝుఅఝు) నామినేషన్ తిరస్కరణకు గురైంది. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం జడ్పీటీసీ స్థానానికి వైకాపా తరఫున బొత్స చైతన్య నామినేషన్ దాఖలు చేశారు. చైతన్యకు విజయనగరంలో ఓటు ఉందని ప్రాదేశిక ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రిటర్నింగ్ అధికారి నామినేషన్ తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై వైకాపా జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, న్యాయవాదులు.. జిల్లా కలెక్టర్‌కు అప్పీల్ చేశారు.



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో..

అక్టోబర్ 26న తిరుమలలో పౌర్ణమి గరుడ సేవ

తిరుమల: తిరుమలలో అక్టోబర్ 26న పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ఈ మేరకు తితిదే అధికారిక ప్రకటన విడుదల చేసింది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ఈ గరుడ సేవ జరగనుంది. సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్పస్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 25, 2026

సంపాదకీయం

వివేచన మేల్కొంది.. నిరసన రగుల్కొంది

స్వేచ్ఛ కోల్పోయినా, తగ్గిపోయినా మనిషి మనుగడ వర్ధిల్లుతుందా? అసాధ్యం. ఆహార ఇంధనాలు కొరవడినప్పుడు మనిషి జీవితంలో సుఖ సంతోషాలు కొరవడుతాయి. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఏం చేస్తారు? నిరసన తెలుపుతారు. తిరుగుబాటు చేస్తారు. ఇప్పుడు పలుదేశాలలో ప్రజలు ముఖ్యంగా యువజనులు పెద్దఎత్తున అదే చేస్తున్నారు. ఫ్రాన్స్, అల్బేనియా, బెల్జియం, బ్రెజిల్, చిలీ, ఇటలీ, మొరాకో, పోర్చుగల్.. అన్నట్టు మన భారత్‌లోనూ యువత ఉగ్రతాండవం చేస్తోంది. ఈ పరిస్థితులకు ప్రభుత్వాలదే బాధ్యత అని నిందిస్తున్నారు. సంక్షోభాన్ని ఉపశమింపజేసేందుకు గానీ, అవసవ్య పరిస్థితులను సరిదిద్దేందుకు గానీ ప్రభుత్వాలు చేయవలసినది చేయడం లేదని దేశ దేశాల జనులు భావిస్తున్నారు. కొన్ని యూరోపియన్ దేశాలలో అయితే నిరసనలు హింసాత్మకంగా పరిణమించాయి.

ఆహార ధరలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని హరించివేస్తున్నాయని, ఇంధన వ్యయాలు భరించలేని విధంగా ఉన్నాయని అమెరికాలో ప్రజాకోటి అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలే ఇందుకు కారణమని అమెరికన్లు నిందిస్తున్నారు. ఫ్రాన్స్‌లో విద్యార్థులు వీధుల్లో చెలరేగిపోతున్నారు. పాఠశాలల్లో సదుపాయాలు లోపించడం, ఉపాధ్యాయుల కొరతతో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయన్న ఆందోళనతోనే ఫ్రెంచ్ విద్యార్థి లోకం అట్టుడికిపోతోంది. ఈ పరిస్థితికి కారకుడు అధ్యక్షుడు మేక్రాన్ అన్నదే ప్రతి ఫ్రెంచ్ పౌరుడి మాట. వెలకట్టలేని బంగారు మాగాణాలను అమెరికా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారు అన్నది అల్బేనియాలో ప్రజాఫిర్యాదు. ప్రధానమంత్రి ఎడి రామ ఇందుకు బాధ్యుడని అల్బేనియన్ల ఆరోపణ. 'ఆహారాన్ని సమకూర్చుకోగలిగినప్పుడే, నాణ్యమైన విద్యను పొందగలిగినప్పుడే, నా పరిసరాల పచ్చదనాన్ని కాపాడుకోగలిగినప్పుడే నేను స్వేచ్ఛాయుత జీవిని' అన్న ప్రజల వివేకశీల వివేచనలో భాగమే ప్రస్తుతం దేశదేశాలను కుదిపేస్తున్న నిరసన పోరాటాలు. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం గుర్తుందా? ఉప్పుపై పన్నుకు వ్యతిరేకంగా ఆయన నిర్వహించిన నిరసన లాంటివే ప్రస్తుత నిరసనోద్యమాలు. నిజమే, ఉప్పుపై పన్ను ఒక వ్యక్తి స్వేచ్ఛను తగ్గించదు. అయితే వలస పాలకులు విధించిన ఉప్పు పన్ను మహాత్మాగాంధీ స్వేచ్ఛా దార్శనికతకు అసంగతమైనది. ఆ పన్ను విధించడంలో వలస పాలకుల ఆలోచనను ఆయన అసహ్యించుకున్నారు, ప్రజలను చైతన్యపరిచారు.

సార్వభౌమిక ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రతి పౌరుడి అమూల్యమైన హక్కు. అది ప్రజాస్వామిక నైతికత. మనది ప్రజాస్వామ్య దేశం. మరి ఓటర్ జాబితాల నుంచి 13,30,00,000 (26 రాష్ట్రాలలోని మొత్తం వయోజనులలో 14శాతం) పేర్లను తొలగిస్తే నిరసన ప్రజ్వరిల్లదని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఎలా విశ్వసించింది? ఈ సర్కారు అంత మందబుద్ధిగలదని నేను నమ్మలేకపోతున్నాను. ఒక 'ప్రక్రియ'ను అనుసరించి ఓటర్ జాబితాల నుంచి ఆ పేర్లను తొలగించినట్టు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) వెల్లడించింది. ఆ 'ఒక ప్రక్రియ' న్యాయవిహిత ప్రక్రియ కాదు. చట్టబద్ధంకాని చర్యకు పాల్పడినట్లు ఈసీఐ అంగీకరించింది. తొలగించిన ఓటర్ల పేర్లను జాబితాలలో తిరిగి చేర్చేందుకు ఎన్నికల సంఘం ఇప్పుడు 'ప్రత్యేక శిబిరాల'ను నిర్వహిస్తోంది.

26 రాష్ట్రాలలో మూడు దశలుగా సర్ ప్రక్రియను అమలుపరిచారు. మొదటి దశలో ఒక రాష్ట్రంలోను, రెండో దశలో 9 రాష్ట్రాలలోను, మూడో దశలో 16 రాష్ట్రాలలోను అమలుపరిచారు. ఆయా రాష్ట్రాలలో వయోజన జనాభా-- మొదటి దశ ఏకైక రాష్ట్రంలో 8.21 కోట్లు, రెండో దశ 9 రాష్ట్రాలలో 51.60 కోట్లు, మూడోదశ 16 రాష్ట్రాలలో 35.50 కోట్లు. ఓటర్ జాబితాల నుంచి తొలగించిన పేర్లు-- మొదటి దశలో 0.65 కోట్లు, రెండో దశలో 6.50 కోట్లు, మూడో దశలో 6.15 కోట్లు. మొత్తం తొలగింపులు (మృతులతో సహా) 13.30 కోట్లు. మొత్తం వయోజన జనాభాలో తొలగింపుల శాతం-- మొదటి దశలో 7.92శాతం, రెండో దశలో 12.6 శాతం, మూడో దశలో 17.18శాతం. మూడు దశలలో తొలగింపుల సగటు 14 శాతం.

ఓటర్ జాబితాలను రూపొందించడం వ్యయ ప్రయాసలతో కూడిన పని. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ అమలుకు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు? ఓటర్ల నమోదును మళ్లీ చేపట్టేందుకు చేస్తున్న వ్యయమెంత? ఆ వ్యయభారాన్ని ఎవరిపై మోపుతారు? పన్నుల రూపేణా ప్రజలపైనే కదా. అనేక సహేతుక కారణాలతో సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈసీఐకి సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. నోటీసు అందిన మరుసటి రోజే ఈసీఐ తన విధానాన్ని మార్చుకున్నది. రివాజు అయిన స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్)కు మళ్లింది. ఇదే నేను పైన ప్రస్తావించిన ఈసీఐ 'ఒప్పుకోలు'. పశ్చిమబెంగాల్‌లో మాత్రమే జాబితాల నుంచి పేర్ల తొలగింపునకు బాధితులయిన ఓటర్లు అప్పీల్ చేసుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఆ మేరకు దాఖలయిన 22,00,000 అప్పీళ్లలో దాదాపు 1,26,000ను ఆరునెలల్లో పరిష్కరించారు. 91--93శాతం అప్పీళ్లను అనుమతించారు. ఆ అప్పీలుదారుల పేర్లను ఓటర్ జాబితాలలో చేర్చాలని ఆదేశించారు. అయితే ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలలో వారు ఓటు వేయలేకపోయారు. ఇతర రాష్ట్రాలలో పేర్ల తొలగింపునకు గురైన ఓటర్లకు అప్పీల్ చేసుకునేందుకు అనుమతి లేదు. వారి పేర్లు ఓటర్ జాబితాలలో తిరిగి చేర్చేంతవరకు ఏ ఎన్నికల్లోను ఓటు వేసేందుకు అర్హులుకారు. సర్ బాధిత ఓటర్ల పునఃనమోదు అనేది ఈసీఐ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంది. సర్‌పై నిరసన సాధారణ నిరసన కాదు. స్వేచ్ఛ కోసం, ఓటుహక్కు కోసం పోరాటమది.

ఇప్పుడు ప్రజలు చేస్తున్న మరో పోరాటాన్ని చూద్దాం. అది ఆహారం కోసం ప్రజ్వరిల్లుతున్న పోరు. ఆహార ధరలు మిన్నంటుతున్నాయి. సామాన్య కుటుంబాలు భరించలేని ధరలవి. 80 కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వం నెలనెలా ఐదు కిలోల ఆహారధాన్యాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే అంతర్గత వలసదారులు అయిన కోట్లాది శ్రామికులకు ఆ సదుపాయం లభించడం లేదు. ఆహార ధరలు పెరిగిపోతుండగా అనియత/ దినసరి శ్రామికుల నిజవేతనాలు స్తంభించిపోయాయి లేదా తగ్గిపోతున్నాయి. దేశ శ్రామికశక్తిలో వీరు 20శాతంగా ఉన్నారన్నది వాస్తవం. ఇంతమంది కష్ట జీవుల జీవనయాతనలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పనవసరం లేదు.

రగులుతున్న మరో పోరు చౌక ఇంధనం కోసం. పెట్రోలు, డీజిల్, విద్యుత్, గ్యాస్, కిరోసిన్, వంట చెరకు ధరలు పెరిగిపోతున్నాయి. బస్సు, రైలు, విమాన ప్రయాణాలు ప్రియమైపోతున్నాయి. టోకు ధరల సూచీ 11.39శాతంగాను, వినియోగవస్తువుల ధరల సూచీ 5.54శాతంగాను ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతం. యుద్ధాలు, ట్రంప్ సుంకాలు మొదలైన బాహ్య కారణాలు ధరల పెరుగుదలకు ఆజ్యం పోస్తున్నాయి. ఈ పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. 2009--11లో, ఆ తరువాత 2013--14లో ధరల పెరుగుదలకు యూపీఏ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని భారతీయ జనతా పార్టీ గొంతుచించుకున్నది.

ఈ నిరసన పోరాటాలు అణచివేతకు గురైన లేదా లేకుండా పోయిన హక్కుల కోసం కూడా కొనసాగుతాయి. పాలనా వ్యవస్థ మార్పు (రెజీమ్ చేంజ్) అనేది ఒక అవమానకరమైన అర్థాన్ని సంతరించుకున్నది. 'ప్రభుత్వం మార్పు'గా దానిని అర్థం చేసుకోవాలి. ఒక ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేసేందుకు శాంతియుతంగా నిరసనలు నిర్వహించడంలో ప్రతిపక్షాలు, పౌర సమాజ సంఘాలకు హక్కు ఉంది. ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం, దాని అవినీతిని బహిర్గతం చేయడం, అధికారం నుంచి దించేయడం అనేవి ప్రతిపక్షాల విధ్యుక్త ధర్మమని లోక్‌సభలో హరివిష్ణు కామత్ 1964 డిసెంబర్ 1న, ప్రణబ్ ముఖర్జీ 2016 నవంబర్ 19న ఉద్ఘాటించారు. ఇండియా కూటమికి, కాక్రోచ్ జనతా పార్టీకి, విద్యార్థి సంఘం ఏఐఎస్ఏకు, ఇతరులకు ఇప్పుడు ఈ హక్కును ఎందుకు నిరాకరిస్తున్నారు?

ఎడిటర్ చైతన్య

ఏపీ బ్రాండ్‌పై

ఆందోళన కలిగించేలా జగన్ చర్యలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఒకప్పుడు బాహ్య శక్తుల నుంచి వచ్చేదని సీఎం చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఆ సమస్య ఓ రాజకీయ పార్టీ నుంచి వస్తోందని విమర్శించారు. నేతలు నేరాలు చేస్తూ.. శాంతి భద్రతల సమస్యలు సృష్టించిన రాష్ట్రాలు అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. ఉండవల్లిలోని పార్టీ కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు."2019-24 మధ్య విధ్వంసం పరాకాష్ఠకు చేరింది. తెలుగు జాతి మొత్తం తిరుగుబాటు చేసే పరిస్థితిని గత వైకాపా పాలకులు తెచ్చారు. నేరాలు, రౌడీయిజం చేసేవారిని ప్రజలు హర్షించరు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. కాంగ్రెస్ పార్టీ, వైఎస్ మనస్తత్వంతో పోల్చితే జగన్‌ది భిన్న మనస్తత్వం. ఆయన మనస్తత్వం రాష్ట్రానికే ప్రమాదం. స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు 59 పిటిషన్లు వేశారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నించారు. ఆర్థిక నిధులు రాకుండా స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టు వరకూ వెళ్లి పోరాడాం. ఎక్కడ అవకాశం ఉంటే.. అక్కడ బీసీలకు సీట్లు ఇచ్చాం"

జగన్ అరాచకాలపై చర్చ జరగాలి..

"జగన్ పార్టీ చేస్తోన్న హింస, చెబుతున్న అబద్ధాలు, అరాచకాలపై ప్రజల్లో చర్చ జరగాలి. ఫేక్ ప్రచారం చేసి కోర్టులకు వెళ్తూ.. క్రిమినల్ లిటిగెంట్లుగా మారుతున్నారు. కోర్టులకు కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌పై ఆందోళన కలిగించేలా జగన్ చర్యలు ఉన్నాయి" అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

వైకాపా క్రిమినల్ పాలిటిక్స్..

"వైకాపా క్రిమినల్ పాలిటిక్స్ చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దౌర్జన్యాలకు పాల్పడింది. ఓ ఎంపీ వాహనంతో ఎన్డీయే కార్యకర్తను తొక్కించారు. పుంగనూరు, రాయచోటి, కనిగిరి, దర్శి, కడప, తంబళ్లపల్లె, తిరుపతితో పాటు పలు ప్రాంతాల్లో అరాచకం సృష్టించారు. రాష్ట్రం తగులబడినా.. తమ అజెండా నెగ్గాలన్నది వైకాపా ఆలోచన" అని చంద్రబాబు మండిపడ్డారు.

జగన్ కంసమామ..

"మేనకోడలి పెళ్లి ఆపి జగన్ కంసమామగా తయారయ్యారు. షర్మిల కుమార్తె పెళ్లికి ఆహ్వాన పత్రికలు పంచాక పెళ్లికి అడ్డుపడ్డారు. సొంత చెల్లి పట్ల జగన్ అనుసరిస్తున్న తీరును ప్రజలు అర్థం చేసుకోవాలి" అని చంద్రబాబు అన్నారు.ఈ సందర్భంగా వైకాపా హింసాత్మక ఘటనల వీడియోలను చంద్రబాబు ప్రదర్శించారు. "అదే హింస.. అవే అబద్ధాలు.. అవే అరాచకాలు" పేరుతో బుక్‌లెట్ విడుదల చేశారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియ సుదీర్ఘకాలం నిలిచిపోయిందని తెలిపారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిన తర్వాత కూడా గతంలో ఈ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రిగారు వెల్లడించారు.

జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేలా, అందరికీ ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

రోడ్డు ప్రమాద బాధితులకు అండగా పీ.ఎం రాహత్ పథకం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

అక్టోబర్ 24: రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించే పీ.ఎం రాహత్ పథకం లో రాష్ట్రంలోని అన్ని నెట్ వర్క్ హాస్పిటల్స్ ను నమోదుచేయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కోరారు. ప్రధాన మంత్రి రోడ్డు ప్రమాద బాధితులకు ఆసుపత్రిలో మెరుగైన చికిత్సా పథకం (పీ.ఎం రాహత్) అమలుపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పి.లు, ట్రాన్స్పోర్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రవాణా శాఖ కమీషనర్ ఇలంబర్తి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, ఆరోగ్య శ్రీ సి.ఈ.ఓ జెండగి హనుమంతు లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను తక్షణమే గోల్డ్ అవర్ లో సమీపంలోని ఆసుపత్రిలో చేర్చితే వైద్య చికిత్సలకు పీ.ఎం రాహత్ పథకం కింద లక్షన్నర రూపాయ విలువైన చికిత్సలు అందించడం జరుగుతుందని అన్నారు. అయితే, ఈ పీ.ఎం రాహత్ పథకంలో రాష్ట్రంలోని హాస్పిటల్స్ నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ పథకంలో ఒక వెయ్యికి పైగా హాస్పిటల్స్ నమోదు కాగా, ఈ పీ.ఎం రాహత్ స్కీమ్ లో కేవలం 469 ఆసుపత్రులు మాత్రమే ఎన్రోల్ అయ్యాయని తెలిపారు. మిగిలిన ఆసుపత్రులన్నింటినీ ఈ పీ.ఎం రాహత్ పథకంలో నమోదు అయ్యేవిధంగా తగు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ ఆదేశించారు. ఈ పథకం క్రింద ప్రతీ సంవత్సరం కనీసం ఒక వంద కోట్లరూపాయలు

పోలీసుల నోటీసులు.. సంతకం చేయను?: నేహా బోరా

మొదటిపేజీ తరువాయి

బంధువుల ఇంట్లో బంగారం కొట్టేసి... వారినే పూజకు పిలిచి..

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండు చేస్తూ అక్టోబరు 16న ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. మండి హౌస్ వద్ద భారీ సంఖ్యలో ఏఐఎస్ఏ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. వారిని నిలువరించే ప్రయత్నంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. పోలీసులు, ఏఐఎస్ఏ కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ నేపథ్యంలోనే అక్టోబర్ 17న పోలీసులు నేహా బోరాకు నోటీసులు జారీ చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఒప్పందంపై సంతకాలు చేయాలని కోరారు. బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 126 ప్రకారం పోలీసులు నోటీసులిచ్చారు. దీని ప్రకారం విచారణ సమయంలో శాంతియుతంగా నడుచుకుంటానని మాట ఇస్తూ.. వ్యక్తిగత బాండ్‌పై సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ, చట్టాన్ని విస్మరించి నేహా బోరా అందుకు నిరాకరించారు.

కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్

మొదటిపేజీ తరువాయి

ఒకదానిపై మరోటి విమర్శలు చేసుకుంటాయి తప్ప అభివృద్ధి చేయాలనే ఆలోచన వాటికి లేదు. కరెంటు ఇవ్వడం లేదు. సూర్యుడు ఉచితంగా కరెంటును ఇస్తున్నాడు కదా.. ప్రతి ఇంటి మీద రెండు కిలోవాట్ల సోలార్ పెట్టమని ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఎందుకు చెప్పడం లేదు. 50% ఇళ్ల మీద సోలార్ అమర్చితేనే.. పంచాయతీ నిధులు ఇస్తామని ఎందుకు చెప్పడం లేదు. ప్రతి ఇంటికి రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ అమరికపై కేంద్రప్రభుత్వం 60% సబ్సిడీ ఇస్తుంది కదా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వినియోగించుకోవట్లేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు కాలువలు కట్టలేదు. గత ముఖ్యమంత్రికి ఆ కాంట్రాక్టర్ దోస్తు. ఈ ముఖ్యమంత్రికి కూడా ఆ కాంట్రాక్టర్ దోస్తే. మరి అందరు దోస్తులయితే దుబ్బాక కాలువలు ఎవరు తవ్వుతారు' అని ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వీబీ--గ్రామ్‌జీ పథకం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద చేపట్టాల్సిన పనులపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో జల సంరక్షణ, ఉపాధి కల్పన, శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మొత్తం 370 పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ఎనిమిది నెలల కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను అక్టోబర్ 30వ తేదీలోగా సిద్ధం చేయాలని, నవంబర్ 1వ తేదీ నుంచి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణతో పాటు గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించేలా పనులను రూపొందించాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులకు పొడి భూముల్లో సాగు చేసే పంటలపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో పండే పంటలు, వర్షాధార వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రణాళికల్లో సర్పంచ్‌లను భాగస్వాములను చేయాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

జాబ్ కార్డుల జారీలో జాప్యంపై కఠిన చర్యలు

ఉపాధి హామీ పథకం కింద అర్హులైన వారికి జాబ్ కార్డులు జారీ చేయడంలో జాప్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు. ముఖ్యంగా ఆదివాసీ గిరిజన కుటుంబాలకు జాబ్ కార్డుల జారీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల్లో 7 శాతం పని వాటాను తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను తగ్గించడంతో పాటు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే ఆస్తులను నిర్మించడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. నిర్దేశించిన గడువులో మండల ప్రణాళికలను సిద్ధం చేసి, నవంబర్ 1 నుంచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాబ్ కార్డుల జారీలో నిర్లక్ష్యం, పనుల అమలులో జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.ం

కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది: మంత్రి అడ్లూరి

ఫామ్‌హౌస్‌లో కూర్చొని విషం చిమ్ముతున్నారు: ఎ మ్మెల్యే వేముల వీరేశం

ఎల్ నినో ప్రభావం, కరవు పరిస్థితులపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ నేతలు ఘాటుగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని పరిస్థితులను వివరిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం విమర్శలు గుప్పించారు. కరోనా సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని మంత్రి అడ్లూరి ఆరోపించగా.. ఫామ్‌హౌస్‌లో కూర్చొని ప్రభుత్వంపై విమర్శలు చేయడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందని వేముల వీరేశం మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలు ఎల్ నినోపై బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టారు.

కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది: మంత్రి అడ్లూరి

కరోనా మహమ్మారి సమయంలో తన సొంత చెల్లిని కోల్పోయానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ఉంటే తన చెల్లి ప్రాణాలతో ఉండేదని వ్యాఖ్యానించారు. అప్పటి కేసీఆర్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే కరోనా మందులు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్లాయని ఆరోపించారు. ఆ సమయంలో కనీసం మాస్కులు కూడా అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. మహమ్మారి సమయంలో కేసీఆర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఆరోపించారు. కరోనా మరణాలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తారా? అని అడ్లూరి ప్రశ్నించారు. కరోనా సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ హుందాగా వ్యవహరించిందని ఆయన పేర్కొన్నారు. కరవుకు కాంగ్రెస్ కారణమైతే, కరోనా సంక్షోభానికి బీఆర్ఎస్ కారణమా? అని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ నేతల విమర్శలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. ఎల్ నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపించే ప్రకృతి సంబంధిత పరిణామమని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులను రాజకీయాలతో ముడిపెట్టి విమర్శలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందిస్తున్నారని, విపత్తుల సమయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. తెలంగాణలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మంత్రి అడ్లూరి ధీమా వ్యక్తం చేశార

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 25, 2026

ఆదిలాబాద్ గిరిజనుల కుల ధ్రువీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం

1950 నాటికి ఉన్న నిబంధనల ఆధారంగా పరిశీలన
అర్హులైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి
మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన వారి క్లెయిమ్‌లపై
అప్రమత్తంగా ఉండాలి
నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష
గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



హైదరాబాద్, అక్టోబరు 24: జన తెలంగాణ

ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులకు చట్టబద్ధంగా, సమగ్రంగా పరిష్కారం చూపాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ అంశం అత్యంత సున్నితమైనదని, అర్హులైన గిరిజనులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడటంతోపాటు, అనర్హులు కుల ధ్రువీకరణ పత్రాలు పొందకుండా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆదిలాబాద్ జిల్లాలో కుల ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించిన సమస్యలపై మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గారి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లాలోని ఏయే గ్రామాలు, మండలాల్లో సమస్య తీవ్రంగా ఉందో గుర్తించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మంత్రి సూచించారు.

నిబంధనలకు లోబడే నిర్ణయాలు

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, రాష్ట్రంలో అమల్లో ఉన్న చట్టాలు, నిబంధనలకు అనుగుణంగానే అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా 1950కి ముందు ఉన్న ఆధారాలు, అప్పటి చట్టపరమైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న పాత రికార్డులు, ఓటరు జాబితాలు తదితర ఆధారాలను సమగ్రంగా పరిశీలించి అర్హత ఉన్న వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వలస వచ్చిన వారి విషయంలో అప్రమత్తత

మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన వ్యక్తులు స్థానిక గిరిజనులుగా కుల ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు చేసే క్లెయిమ్‌లను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. నిజమైన స్థానిక గిరిజనులకు నష్టం కలగకుండా చూడటంతోపాటు, నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ ధ్రువీకరణ పత్రాలు పొందకుండా రెవెన్యూ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అదే సమయంలో కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకునే నిజమైన గిరిజనులను రెవెన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే భావన కలగకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి చట్టపరమైన హక్కు లభించేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన

సమస్య ఉన్న గ్రామాలు, మండలాల వారీగా వివరాలను సేకరించి, పాత రెవెన్యూ రికార్డులు, ఓటరు జాబితాలు, కుటుంబ వివరాలు, స్థానిక నివాసానికి సంబంధించిన ఆధారాలను పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. ఒకే విధమైన నిబంధనలను అన్ని ప్రాంతాల్లో అమలు చేస్తూ, అర్హత నిర్ధారణకు స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని సూచించారు.

నవంబర్ రెండో వారంలో మరోసారి సమావేశం

ఈ సమస్యపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. అప్పటిలోగా అధికారులు గ్రామాలు, మండలాల వారీగా సమస్యల వివరాలను సేకరించి, అర్హత కలిగిన దరఖాస్తుదారుల పరిస్థితి, పెండింగ్ దరఖాస్తులు, ఎదురవుతున్న న్యాయపరమైన అంశాలు తదితర వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు.

అన్ని వర్గాల ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఎవరికీ అన్యాయం జరగకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి అన్నారు.

చట్టపరంగా పరిష్కరిస్తా

"ఈ సమస్యను పరిష్కరించడం మంత్రిగా నా బాధ్యత. అర్హులైన గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందేలా చట్టపరమైన అన్ని అవకాశాలను పరిశీలిస్తాం. అదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ ప్రయోజనం పొందకుండా చూస్తున్నాం" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.

అర్హులైన గిరిజనులకు ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో అనవసర జాప్యం లేకుండా చూడాలని, సందేహాస్పద కేసులను నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ, సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్హర్ మహేష్‌దత్ ఏక్కా, ప్రత్యేక కార్యదర్శి, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, టీసీఆర్‌అండ్‌టీఐ డైరెక్టర్ డాక్టర్ వి.సముజ్వల, ఐటీడీఏ ఉట్నూర్ ఏపీవో వసంతరావు, టీసీఆర్ డ టీఐ అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఏ.లీల, మూడు మండలాల తహసీల్దార్లు, బోథ్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, ఆదిలాబాద్ మాజీ ఎంపీ వేణుగోపాలచారి, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, శ్యాంనాయక్, నరేష్‌జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విఠల్ రుక్మిణి దేవాలయంలో పాల్కి సోహళా ఉత్సవంలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్ బండి రమేష్



కూకట్‌పల్లి అక్టోబర్ 24 జన తెలంగాణ

కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్‌లోని విఠల్ రుక్మిణి దేవాలయంలి లో ఈ రోజు గ్యాస్ బా తుకారాం, జై జై రామ్ కృష్ణ హరి ఆహ్వానం మేరకు నిర్వహించిన పాల్కి సోహళా ఉత్సవంలో ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్ తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్,టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ సచిన్ సావంత్ బండి రమేష్ మాట్లాడుతు భారతదేశం అనేక భాషలు, మతాలు, సంస్కృతులు కలిగిన దేశం. కానీ మనల్ని కలిపి ఉంచేది మన ఐక్యత, మన సోదరభావం. మానవత్వం తో మనమంతా ఒక్కటిగా నిలబడాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, లక్ష్మయ్య,, గోపిశెట్టి రాఘవేందర్, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు, తూము సంతోష్, కాలికోట శంకర్, రాజేష్ శంకర్ కుమార్ గౌడ్, నియోజకవర్గం మైనారిటీ చైర్మన్ ఎండీ చున్ను పాషా, కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్, సప్పిడి భాస్కర్, కాలికోట బాలరాజ్, శివా చౌదరి, తూము సచిన్, టీంకు కార్యకర్తలు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్ వద్ద రూ. 3.22 కోట్లతో నూతన సిటీ బస్ టర్మినల్ నిర్మాణానికి శ్రీకారం...100 రోజుల్లో నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యం :

మంత్రి పొన్నం ప్రభాకర్
మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు రాష్ట్రంలో 367 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి, రూ. 12,888 కోట్లు ఆదా : పొన్నం ప్రభాకర్.
విశ్రాంత కార్మికులకు చెల్లించాల్సిన రూ. 1400 కోట్ల బకాయిలను చెల్లించేందుకు సిద్ధం - ముఖ్యమంత్రి గారితో చర్చించాం : పొన్నం
పీఎం ఈ-డ్రైవ్ కింద రాష్ట్రానికి మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు : పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్ వద్ద రూ.3.22 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన సిటీ బస్ టర్మినల్ నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ , మున్సిపల్ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, పీర్జాదిగూడ, బోడుప్పల్, ఉప్పల్ పరిసర ప్రాంత ప్రజల ప్రయాణ ఇబ్బందులను తొలగించేందుకే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థిక సహకారంతో ఈ బస్ టర్మినల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. స్థానిక ప్రాంత పేరు ప్రతిబింబించేలా ఈ కొత్త బస్ స్టేషన్‌కు నామకరణం చేస్తామని, 100 రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 1,053 బస్సు ట్రిప్పుల ద్వారా లక్ష మంది ప్రయాణికులకు అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు.

మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు 367 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి రూ. 12,888 కోట్లు ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఇప్పటికే 3,000 పైగా నూతన బస్సులను కొనుగోలు చేశామని, పీఎం ఈ-డ్రైవ్ కింద మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయని వెల్లడించారు. ఢిల్లీ తరహా కాలుష్యం హైదరాబాద్‌లో రాకుండా ఉండేందుకు ఈవీ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, తొలి దశలో 250 పాత డీజిల్ బస్సులను రిట్రోఫిట్ చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ. 1,400 కోట్ల బకాయిలపై ముఖ్యమంత్రితో చర్చించామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వెలువడుతుందని పేర్కొన్నారు. అలాగే దశాబ్ద కాలం తర్వాత ఆర్టీసీ ఎన్నికలు నిర్వహించామని, గుర్తింపు సంఘంతో కమిటీ వేసి విలీన ప్రక్రియ ముందుకు తీసుకెళ్తామని వివరించారు.

టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నూతన టర్మినల్ పూర్తిగా నగర (సిటీ) బస్సు సేవలకు మాత్రమే కేటాయించబడుతుందని తెలిపారు. యాదగిరిగుట్ట, వరంగల్, ఉమ్మడి నల్గొండ వంటి దూర ప్రాంతాలకు వెళ్లే జిల్లా సర్వీసులు యథావిధిగా ఉప్పల్ పాత బస్ స్టాండ్ టర్మినల్ నుంచే నడుస్తాయని స్పష్టం చేశారు. ఈ టర్మినల్ ప్రాంగణంలోనే ప్రత్యేక బస్ పాస్ కౌంటర్, నిరంతర సమాచారం అందించే విచారణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉప్పల్ ప్రధాన రహదారిపైనే బస్సులను నిలపడం వల్ల ఏర్పడే తీవ్ర ట్రాఫిక్ జామ్‌లకు ఈ టర్మినల్‌తో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎండీ నాగిరెడ్డి తెలిపారు. బస్సులన్నింటినీ టర్మినల్ లోపలికి మళ్లించడం వల్ల ఉప్పల్ రింగ్ రోడ్డు, చౌరస్తాలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందన్నారు. బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలకు సికింద్రాబాద్, మెహదీపట్నం, ఐటీ కారిడార్, పటాన్‌చెరు వంటి ప్రాంతాలకు ప్రయాణం ఇకపై సులభతరం కానుందని వివరించారు. దశాబ్దాలుగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యలకు ముగింపు పలుకుతూ అధునాతన సిటీ బస్ టర్మినల్ అందుబాటులోకి రావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నూతనంగా తయారైన రెట్రోఫిట్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ నాగిరెడ్డి పరిశీలించి అధికారులతో కలిసి అందులో ప్రయాణించారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్ ఆర్టీసీ ఈడీ లు సిహెచ్ .వెంకన్న, రాజశేఖర్, ఏ.శ్రీధర్, ఖుర్షో షా ఖాన్, ఎఫ్ఏ విజయపుష్ప, జెడి నర్మద పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా సంగారెడ్డి సాయిబాబా ఆలయ రజతోత్సవాలు

శనివారం జరిగిన శిఖర కుంభాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి అక్టోబర్ 24 జన తెలంగాణ

పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల సాయిబాబా ఆలయం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన రజతోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ పర్యవేక్షణలో, జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి సహకారంతో మూడు రోజులపాటు యజ్ఞయాగాదులు, కుంభ సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

కూకట్‌పల్లికి చెందిన నరేష్ పంతులు నేతృత్వంలో 30 మంది వేద పండితులు ఈ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదటి రోజు సుదర్శన యాగం, రెండో రోజు శత కలశాభిషేకం, మూడో రోజు శిఖర కుంభాభిషేకం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ సాగిన పూజలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

మూడో రోజు జరిగిన శిఖర కుంభాభిషేకంలో నిర్మల జగ్గారెడ్డి పాల్గొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ముఖ్యులు టీ. కాశప్ప, కేవీ నర్సయ్య, ఎస్. వీరేందర్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్లపల్లి సబ్‌స్టేషన్‌లో అదనంగా 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

మూడు 11 కేవీ ఫీడర్లలో వోల్టేజీ, ఓవర్‌లోడ్ సమస్యలకు పరిష్కారం..

హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

రూ. 1.20 కోట్లతో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, స్థిరమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (ఎ+స్రాణజూ) కీలక చర్య చేపట్టింది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎర్లపల్లి సబ్‌స్టేషన్‌లో రూ. 1.20 కోట్ల ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ (ఎడణ) నిధులతో ఇప్పటికే ఉన్న 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అదనంగా మరో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, అక్టోబర్ 24, 2026న ఛార్జింగ్ చేశారు.

ఈ పనిలో భాగంగా 33 కేవీ హెచ్‌వీ బ్రేకర్, 11 కేవీ ఎల్‌వీ బ్రేకర్‌లను కూడా ఏర్పాటు చేశారు. అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో 11 కేవీ ఎర్లపల్లి ఫీడర్, 11 కేవీ కామ్మెట ఫీడర్, 11 కేవీ ఇండస్ట్రియల్ 24 అవర్స్ ఫీడర్లలో నెలకొన్న తక్కువ వోల్టేజీ, అధిక విద్యుత్ భారం (ఓవర్‌లోడ్) సమస్యలను పరిష్కరించేందుకు వీలు కలిగింది.

ఆరు ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సరఫరా

ఎర్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గోల్లగూడ, కామ్మెట, ఎర్లపల్లి, యెంకపల్లి, తంగటూరు, కొత్తపల్లి ప్రాంతాల విద్యుత్ వినియోగదారులకు ఈ అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ప్రయోజనం చేకూరనుంది. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఫీడర్లపై భారాన్ని తగ్గించి, వోల్టేజీ స్థిరత్వాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నారు. 6,192 మంది విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం

ఈ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో మొత్తం 6,192 మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. వీరిలో 3,542 మంది గృహ వినియోగదారులు, 754 మంది వాణిజ్య



వినియోగదారులు, 1,896 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సంస్థలు, వ్యవసాయ కనెక్షన్లకు మెరుగైన వోల్టేజీతో విద్యుత్ సరఫరా అందించేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా వ్యవసాయ మోటార్ల వినియోగం అధికంగా ఉండే సమయాల్లో ఫీడర్లపై విద్యుత్ భారాన్ని నియంత్రించేందుకు ఈ చర్య దోహదపడుతుంది. విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, ఫీడర్లపై ఓవర్‌లోడ్‌ను తగ్గించడం, వోల్టేజీ స్థిరత్వాన్ని మెరుగుపరచడం ద్వారా వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు ఎ+స్రాణజూ కృషి చేస్తోంది. ఎర్లపల్లి సబ్‌స్టేషన్‌లో చేపట్టిన ఈ అదనపు 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా ఆరు ప్రాంతాల్లోని గృహ, వాణిజ్య, వ్యవసాయ వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు పంపిణీ వ్యవస్థ సామర్థ్యం బలోపేతం కానుంది. ఈ కార్యక్రమంలో డీఈ (ప్రొటెక్షన్) హైమానంద్, ఏడీఈ (ప్రొటెక్షన్) పవన్ కుమార్, ఏడీఈ (ఆపరేషన్స్, చేవెళ్ల) సాయినాథ్, ఏఈ (ఆపరేషన్స్, చేవెళ్ల) రాజేందర్, ఏఈ (ప్రొటెక్షన్) శంకర్ పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాలేదు

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మీడియాతో మాట్లాడారు



హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాలేదని, ప్రపంచవ్యాప్తంగా దీని ప్రభావం ఉందన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూస్తూ రైతుల్లో భయాందోళనలు సృష్టించడం సరికాదని హితవు పలికారు. విపత్తు సమయాల్లో ప్రజల్లో భయాందోళనలు సృష్టించకుండా రైతులకు, ప్రజలకు భరోసా కల్పించాలని, ప్రధాన ప్రతిపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావానికి సంబంధించిన వాస్తవాలను అర్థం చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ నిరుపయోగంగా పడి ఉన్నదని, ఈ వైఫల్యాలకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. కరోనా సమయంలో రెమ్డెసివిర్ ఇంజెక్షన్ల బ్లాక్ మార్కెట్ వ్యవహారంపై మీరు వ్యవహరించిన విధానంపై సమాధానం చెప్పే దమ్ముందా అని అన్నారు. గతంలో దొడ్డు వడ్లు పండిస్తే రైతుబంధు రాదనే ప్రచారంతో రైతులను అయోమయానికి గురిచేశారని విమర్శించారు. వరి వేస్తే ఉరి అని రైతుల్ని భయపెట్టిన చరిత్ర మీదేనని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులకు నష్టం కలగకుండా ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో కోదండరెడ్డి గారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసి ఎల్‌నినో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, వ్యవసాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ప్రతి పది రోజులకు ఒకసారి పంట మార్పిడి, ప్రత్యామ్నాయ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన మీరు నీళ్లు లేవు, నిధులు లేవు, నియామకాలు చేపట్టకుండా మీరు మాత్రమే రాష్ట్రాన్ని దోపిడీ చేసిన మాట వాస్తవం కాదా అని అన్నారు. శివన్నగూడెం ప్రాజెక్టు ఎందుకు పూర్తి కాలేదు, దళితులకు మూడు ఎకరాల భూమి ఏమయ్యింది, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీల అమలుపై బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అబద్ధాలు, నిరాధార ఆరోపణలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించకుండా ప్రతిపక్షం నిర్మాణాత్మక సూచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహచర భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూడా పాల్గొని మాట్లాడారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 25, 2026

ప్రజలను ముందే అప్రమత్తం చేయడం కూడా తప్పేనా హరీశ్‌రావుగారూ?

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

"ప్రజలను ముందే అప్రమత్తం చేయడం కూడా తప్పేనా హరీశ్‌రావుగారూ?

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉందని ముందుగానే ప్రజలను అప్రమత్తం చేయడం బాధ్యతాయుతమైన పాలన.

వాతావరణ పరిస్థితులపై ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం భయపెట్టడం కాదన్నారు ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వ సన్నద్ధత.

ఎల్‌నినోను కాంగ్రెస్ సృష్టించిందా? వాతావరణాన్ని ముఖ్యమంత్రి మార్చగలరా?

ఎల్‌నినో ఒక ప్రపంచవ్యాప్త వాతావరణ పరిణామం. దానికి కాంగ్రెస్ ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీ ఎలాంటి సంబంధం లేదనీ అన్నారు

సమస్య వచ్చే అవకాశం ఉందని ముందుగానే చెప్పడం తప్పు ఎలా అవుతుంది?

కష్టం వచ్చిన తర్వాత పరుగులు కాదు.. కష్టం రాకముందే సిద్ధం కావడమే ప్రజాపాలన అని తెలిపారు

తాగునీరు, సాగునీరు, పశువులకు నీరు--మేత, వ్యవసాయం, ఉపాధి వంటి అంశాలపై ముందుగానే ప్రణాళిక రూపొందించడం ప్రభుత్వ బాధ్యత.అని

కరువు వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందే సన్నద్ధం కావడం మేలుకాదా?

కోవిడ్ సమయంలో ప్రజలు బెడ్లు, ఆక్సిజన్, మందుల కోసం అల్లాడింది మర్చిపోయారా?

కోవిడ్ సమయంలో ఆస్పత్రుల్లో బెడ్లు, ఆక్సిజన్, మందులు, అత్యవసర వైద్య సదుపాయాల కోసం ప్రజలు పడిన ఇబ్బందులు అందరికీ తెలుస నీ గుర్తు చేశారు

అప్పటి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని ముందస్తు సన్నద్ధత చేపడితే దానిని కూడా భయపెట్టడమంటారా?

కోవిడ్ నాటి రికార్డులు.. నేటి ముందస్తు సన్నద్ధత.. ప్రజల ముందుంచుదాం"

గాంధీ, ఉస్మానియా, విమ్స్ వంటి ప్రభుత్వ ఆస్పత్రుల్లో కోవిడ్ సమయంలో ఉన్న బెడ్లు, ఆక్సిజన్, మందులు, వైద్య సదుపాయాల రికార్డులను.. నేడు ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు సన్నద్ధతతో ప్రజల ముందు పోల్చుకుందాం. అని

అసెంబ్లీ సాక్షిగా పారాసిటమాల్ టాబ్లెట్ వేసుకుంటే సరిపోతుందని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ మాటలను మర్చిపోయారా?

"కరువును దాచిపెట్టం.. ఎదుర్కొంటాం; ప్రజలను భయపెట్టం.. అప్రమత్తం చేస్తాం అని

ప్రజలకు వాస్తవ పరిస్థితులను చెప్పడం ప్రభుత్వ బాధ్యత



అన్నారు

సమస్యను దాచిపెట్టి, చివరి నిమిషంలో చేతులు ఎత్తేయడం కంటే ముందుగానే హెచ్చరించి పరిష్కార మార్గాలను సిద్ధం చేయడమే ప్రజాస్వామ్య పాలన నీళ్లు కిందికి పోతున్నాయంటున్నారు.. మరి ఇంత పంట ఎలా పండింది?"

కాళేశ్వరం ఒక్కటే తెలంగాణ వ్యవసాయానికి నీటి ఆధారం అన్నట్టుగా మాట్లాడటం వాస్తవాలను వక్రీకరించడమే.

శ్రీరాంసాగర్, వరదకాలువ, ఎల్లంపల్లి, చెరువులు, భూగర్భ జలాలు, బోర్లు తదితర అనేక నీటి వనరుల ఆధారంగా రైతులు సాగు చేస్తున్నారనీ

"కాళేశ్వరం ఒక్కటే తెలంగాణ సాగునీటి ఆధారం కాదు"

ఒక ప్రాజెక్టులో తలెత్తిన సమస్యను చూపించి మొత్తం తెలంగాణ వ్యవసాయాన్ని కాళేశ్వరానికే ముడిపెట్టడం సరికాదు.

రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి అనేక సాగునీటి వనరులు ఉన్నాయన్నారు

"కాళేశ్వరం సమస్యపై రాజకీయాలు కాదు.. సాంకేతిక పరిష్కారాలే ప్రభుత్వ విధానం"

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిస్థితిపై నిపుణులు, సాంకేతిక సంస్థల నివేదికల ఆధారంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ

రైతులకు ఉపయోగపడేలా నీటి నిర్వహణ, మరమ్మతులు, పునరుద్ధరణపై ప్రభుత్వం దృష్టి పెట్టిందనీ

ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టులపై సమాధానాలు చెప్పాల్సింది ఎవరు?

కాళేశ్వరం నిర్మాణం, డిజైన్, నాణ్యత, నిర్వహణ, ఖర్చులు, వాస్తవ సాగునీటి ప్రయోజనాలపై ప్రజలకు పూర్తి వివరాలు చెప్పాల్సిన బాధ్యత గత పాలకులపై కూడా ఉందన్నారు

రాజకీయ ఆరోపణలు కాకుండా అధికారిక నివేదికల ఆధారంగా చర్చిద్దాం.

ప్రతిపక్షం అంటే ప్రభుత్వం పడిపోవాలని ఎదురు చూడటం కాదు"

ప్రజలకు కష్టం వచ్చినప్పుడు రాజకీయ లాభనష్టాలు చూడకుండా ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలన్నారు

రైతులు, పేదలు, పశువులు, తాగునీటి సమస్యలపై కలిసి పనిచేయడమే బాధ్యతాయుత ప్రతిపక్షం లక్షణం. అని

"కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి.. అనుభవంతో ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలి

కేసీఆర్ తన అనుభవాన్ని రాజకీయ విమర్శలకు మాత్రమే కాకుండా రైతులు, సాగునీరు, తాగునీరు, కరువు పరిస్థితులపై ఉపయోగపడే సూచనలు చేయడానికి వినియోగిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు

"ప్రజల తీర్పుపై నమ్మకం ఉంటే.. ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందా అనే ఆత్రుత ఎందుకు?

ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రభుత్వం గురించి తుది తీర్పు ఎన్నికల్లో ప్రజలే ఇస్తారు. అప్పటి వరకు ప్రజల సమస్యలపై పనిచేయకుండా ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందా అని ఎదురుచూడటం ప్రతిపక్షానికి తగదన్నారు

"ప్రభుత్వం మంచి పని చేస్తే మంచి అని చెప్పే రాజకీయ సంస్కారం కూడా ఉండాలనీ

ప్రతి అంశాన్నీ రాజకీయ కోణంలో చూడకుండా, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తించి, లోపాలు ఉంటే ఆధారాలతో ప్రశ్నించాలి.

ప్రజల ప్రయోజనమే రాజకీయాలకు కేంద్రబిందువు కావాలన్నారు

రైతు పంట పండింది.. ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి.. మరి వ్యవసాయం ఆగిపోయిందని ఎలా అంటారు?

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది. నీటి వనరులు, విద్యుత్, సాగు పరిస్థితులపై వాస్తవాలను పక్కన పెట్టి తెలంగాణ వ్యవసాయం సంక్షోభంలో ఉందని చిత్రీకరించడం రైతులను అవమానించడమే. అని తెలిపారు

హరీశ్‌రావు భయపెట్టేది ఎవరు? ముందే అప్రమత్తం చేసేది ఎవరు?"

ప్రజలకు నిజమైన పరిస్థితిని చెప్పి ముందస్తు చర్యలు తీసుకోవడం భయపెట్టడం కాదు.

సమస్యను దాచిపెట్టి చివరి నిమిషంలో ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టడమే బాధ్యతారాహిత్యం. అని వెల్లడించారు

"కరువు వస్తే చూస్తాం కాదు.. కరువు వచ్చే అవకాశం ఉన్నప్పుడే సిద్ధమవుతాం అని

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో పనిచేస్తోంది.

ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు, పశువులకు నీరు--పశుగ్రాసం వ్యవసాయం.ఉపాధి రంగాలకు అవసరమైన చర్యలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు

కేటీఆర్.... తప్పుడు ప్రచారం చేస్తే... తాట తీస్తా

ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్

హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ



వరుసగా నీ బాగోతాలు బయటపెడుతూనే ఉంటా...

మొన్న దసరా పండగా, అందుకే కొంచెం గ్యాప్ ఇచ్చా....!

పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన, నక్క పులి కాదు, కేటీఆర్, రేవంత్ లా సీఎం కాలేదు.:

కేటీఆర్...నీ హెయిర్, గడ్డం, డ్రెస్ స్టైల్ మార్చడం కాదు....ముందు నీ మైండ్ సెట్ మార్చుకో. అని తెలిపారు

నీకు పిచ్చి పీక్ కు చేరింది, ప్రజా జీవితంలోకి ఉన్న వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజల చేతిలో తన్నులు తినే పరిస్థితి వస్తుందని మండిపడ్డారు

దుబాయ్ వేదికగా నువ్వు, నీ టీమ్ తో సోషల్ మీడియాలో చేయించే బ్లాక్ మెయిల్ దందా, తప్పుడు ప్రచారం అంతా నాకు తెలుసు.

లికొండూరు సాకేత్ తో కోట్లకు కోట్లు సోషల్ మీడియా కు ఖర్చు పెట్టి, ప్రజల ప్రైవేట్ జీవితాలతో నువ్వు చేసే అకృత్యాలను ఆధారాలతో సహా బయటపెడుతాలిఅని పేర్కొన్నారు

లిజెన్ జీ యూత్, గా, తెలంగాణ సగటు యువకుడిగా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారం పై ప్రశ్నిస్తున్నా.

లిఇప్పటివరకు నేను నీపై చెప్పినవన్నీ నిజమేనని ప్రజలందరికీ తెలిసిందన్నారు

నీకు ధైర్యం ఉంటే.... నేను చెప్పినవి నిజం కాకుంటే.... నువ్వే ప్రెస్ మీట్ పెట్టి వాస్తవం ఏంటో ప్రజలకు చెప్పు.

రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక ఫ్యామిలీ విషయాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు

స్కూల్, కాలేజీ, ఫ్రెండ్స్ తో కలిసి దిగిన ఫోటోలను కూడా సోషల్ తప్పుడు ప్రచారం చేస్తున్న నీకు ప్రజలు సమాధానం చెప్పే రోజు వస్తుంది.

కొన్ని కుటుంబాలకు చెందిన పిల్లల ఫోటోలను కూడా తప్పుడు గా ప్రచారం చేసే ప్రమాదం ఉంది.

ప్రైవేట్ లైఫ్ లోకి తొంగి చూసి, తపుడు ప్రచారం చేయడం సరి కాదనీ మండిపడ్డారు

దీ=నా అనుకూల సోషల్ మీడియా ప్రజల పబ్లిక్ లైఫ్ లోకి వెళ్ళి తప్పుడు ప్రచారం చేయడం దారుణం.

సీఎం రేవంత్ ట్రెండ్ ను ఫాలో అవుతున్న కేటీఆర్. అని

నవంబర్ ఒకటి నుంచి లైట్ పింక్, బ్లాక్ ప్యాంట్ వేసుకుని కనిపించబోతున్నారు.

రూ. కోటి 8 లక్షల రూపాయలు యూట్యూబ్ చానల్స్ కు పంచుతావనీ అన్నారు

ఇదంతా కొండూరి సాంకేత్, నితిన్, దిలీప్, అనిల్ వీరంతా... వశ్రీఅస్త్రుత్ కంపెనీ నుంచి డెక్కన్ సరాయ్ హోటల్ నుంచి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం , డబ్బులు డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నారనీ

దుబాయ్ వేదికగా... మీరు చేసే బాగోతం అంతా, ఆధారాలతో సహా మా దగ్గర ఉన్నాయి.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం మొత్తం, నల్గొండకు చెందిన వ్యక్తితో దుబాయ్ నుంచి ఆపరేట్ చేస్తున్నారనీ ధ్వజమెత్తారు

నేను మీద చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం లేదనీ

నేను మాట్లాడే విషయాలు తప్పైతే.... కాదని నిరూపించు, లీగల్ ఎదుర్కో.

నేను నీ విషయాలు బయటపెడితే, నువ్వు తలెత్తుకుని తిరగలేవన్నారు

రౌడీషీటర్ ఆబిద్ బిన్ ఖలీద్ అరెస్ట్: పదునైన కత్తి, బైక్ స్వాధీనం

హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

హైదరాబాద్ (మంగళ్‌హాట్):

మంగళ్‌హాట్ మరియు ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసుల్లో పరారీలో ఉన్న ఖతర్నాక్, మోస్ట్ వాంటెడ్ రౌడీషీటర్ ఆబిద్ బిన్ ఖలీద్ అలియాస్ ఆబిద్ అలియాస్ అల్లాను మంగళ్‌హాట్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి పదునైన కత్తి, రిజిస్ట్రేషన్ లేని తెల్లని కలర్ బజాజ్ పల్సర్ చీూ 200 మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్ట్ అయిన నిందితుడి వివరాలు:

పేరు: ఆబిద్ బిన్ ఖలీద్ అలియాస్ ఆబిద్ అలియాస్ అల్లా (36)

తండ్రి పేరు: ఖలీద్ బిన్ బాదర్,వృత్తి: మెకానిక్,

చిరునామా: ఆర్.కె. పేట్, చిస్తీచమన్, అల్లాబండా, మంగళ్‌హాట్, హైదరాబాద్.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:,

పదునైన కత్తి,

రిజిస్ట్రేషన్ లేని వైట్ కలర్ బజాజ్ పల్సర్ చీూ 200 బైక్,

నేర నేపథ్యం – వివరాలు:

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్.కె. పేట్‌లో పెరిగిన ఆబిద్, చెడు అలవాట్లకు బానిసై 7వ తరగతిలోనే చదువును నిలిపివేశాడు. వ్యసనాలు, చెడు సావాసాల వల్ల 2005 నుంచి నేరాలకు పాల్పడటం మొదలుపెట్టాడు. ఇప్పటివరకు ట్రై-కమిషనరేట్ (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ) పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 35కి పైగా తీవ్రమైన కేసుల్లో నిందితుడిగా ఉండి జైలుకు కూడా వెళ్లాడు. ఇతని నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని 2008లో మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచారు. నిందితుడు



తరచుగా తన నివాస స్థలాన్ని మారుస్తుండటంతో ప్రస్తుతం ఇతని రౌడీషీట్‌ను మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్నారు. ఇతనిపై గతంలో మంగళ్‌హాట్ పిఎస్ పరిధిలో రెండుసార్లు, షాహినాయత్‌గంజ్ పిఎస్ పరిధిలో ఒకసారి.. మొత్తంగా మూడుసార్లు పి.డి. యాక్ట్ (ూణ ూూఖీ) ప్రయోగించారు.

పరారీలో ఉన్న కేసులు:

మంగళ్‌హాట్ పిఎస్ (జతీ.చీశీ. 208/2026): చీణూూ చట్టం, ఆర్మ్స్ యాక్ట్ మరియు దీచీూ సెక్షన్ల కింద నమోదైన కేసులో తీవ్రమైన నేరానికి పాల్పడి పరారీలో ఉన్నాడు.

ఆసిఫ్‌నగర్ పిఎస్ (జతీ.చీశీ. 175/2025): దీచీూ సెక్షన్ల కింద నమోదైన కేసులో పరారీలో ఉన్నాడు.

మంగళ్‌హాట్ పిఎస్ (జతీ.చీశీ. 86/2024): ఇతనిపై ఎన్‌బిడబ్ల్యూ (చీశీఅ-ధీుఅశ్రీుఎశ్రీవ ఔుతీతీుఖ్) పెండింగ్‌లో ఉంది.

పోలీసుల చాకచక్యం – అరెస్ట్:

గత ఆరు నెలలకు పైగా పోలీసుల కంటపడకుండా పరారీలో ఉన్న ఈ రౌడీషీటర్‌పై మంగళ్‌హాట్ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. నిఘా వర్గాల విశ్వసనీయ సమాచారం మేరకు, అక్టోబర్ 23న ఆర్.కె. పేట్ జంక్షన్ వద్ద నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న పదునైన కత్తిని, బైక్‌ను స్వాధీనం చేసుకుని, ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ 25(1దీ)(ఎ) కింద (జతీ.చీశీ. 470/2026) కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

గతంలో నమోదైన ప్రధాన కేసుల జాబితా (మొత్తం 36 కేసులు):

మంగళ్‌హాట్, ఆసిఫ్‌నగర్, షాహినాయత్‌గంజ్, మాదాపూర్, బంజారాహిల్స్, నాంపల్లి, టప్పాచబుత్రా, సైదాబాదు, రాజేంద్రనగర్, ఎస్.ఆర్. నగర్, మీర్‌పేట్, కోదాడ, సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై హత్య (ూవఽ 302 ూూజ), హత్యాయత్నం (ూవఽ 307 ూూజ), దోపిడీ (ూవఽ 392 ూూజ), బెదిరింపులు (ూవఽ 384, 506 ూూజ), గంజాయి/మత్తు పదార్థాల అక్రమ రవాణా (చీణూూ ూూఖీ), ఆయుధాల చట్టం (ూతీఎం ూూఖీ), పోక్సో (ూూజూూ ూూఖీ) మరియు రేప్ (ూవఽ 376(ణ)(ూూ) ూూజ) వంటి తీవ్రమైన కేసులు నమోదు చేయబడ్డాయి.

అభినందనలు:

గోల్కొండ జోన్ డిసిపి జి.రాఘవేందర్ రెడ్డి గారి మార్గదర్శకంలో, కుల్సుంపురా డివిజన్ ఏసిపి ఎ.తిరుపతి గారి పర్యవేక్షణలో మంగళ్‌హాట్ ఎస్‌హెచ్ఓ ూ.రాఘవేంద్ర, డిఐ ూ.మహేందర్, ఎస్సైలు దీ.నరేష్, ఎ.అనూష, వీ.ఆంజనేయులు, రాజశేఖర్ మరియు మంగళ్‌హాట్ పోలీసు బృందం సమర్థవంతంగా వ్యవహరించి ఈ అరెస్టును పూర్తి చేశారు.

జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ నుండి ఎన్ఎఫ్‌సిఎల్ జంక్షన్ వరకు సిగ్నల్-రహిత ట్రాఫిక్

హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ



జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ నుండి ఎన్ఎఫ్‌సిఎల్ జంక్షన్ వరకు సిగ్నల్-రహిత ట్రాఫిక్‌ను నిర్ధారించడానికి రూపొందించిన 4.3 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మరియు సీనియర్ అధికారులు సమీక్షించారు.

తనిఖీలోని కీలక ఆదేశాలు:

జంక్షన్ మెరుగుదలలు: కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు, కేబీఆర్ పార్క్ ప్రధాన ప్రవేశ ద్వారం, అగర్సేన్ జంక్షన్ మరియు జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ వద్ద అప్‌గ్రేడేషన్ పనులను వేగవంతం చేయాలి.

యుటిలిటీల తరలింపు: కేబీఆర్ పార్క్ చుట్టూ యుటిలిటీలను తరలించడానికి టిజిఎస్‌పిడిసిఎల్‌తో తక్షణమే సమన్వయం చేసుకోవాలి.

జియోటెక్నికల్ పనులు: ముగ్ధ జంక్షన్ నుండి ఎన్ఎఫ్‌సిఎల్ జంక్షన్ వరకు ఉన్న మార్గంలో ఫౌండేషన్ డిజైన్ పరిశోధనలను వేగవంతం చేయాలి.

నిర్మాణం ఽ ఫ్యాబ్రికేషన్: జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ మరియు ముగ్ధ జంక్షన్ మధ్య ఫౌండేషన్ తవ్వకాలు మరియు ఆఫ్-సైట్ స్టీల్ ఫ్యాబ్రికేషన్‌ను వేగవంతం చేయాలి.

దేశంలో ఎక్కడా లేని విధంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకొచ్చాం:

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్: అక్టోబర్ 24 జన తెలంగాణ

గాంధీ భవన్‌లోని ఇందిరా భవన్‌లో టీపీసీసీ లీగల్ సెల్ కార్యవర్గ సమావేశం లీగల్ సెల్ చైర్మన్ అశోక్ గౌడ్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ఏఐపీసీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అడ్వకేట్ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, అదే సమయంలో ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని పేర్కొన్నారు. న్యాయవాద వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన అనేక మంది నాయకులు రాణించారని తెలిపారు. తాను కూడా అడ్వకేట్ కావాలనుకున్నప్పటికీ ఆ అవకాశం దక్కలేదని గుర్తుచేసుకున్నారు.

దేశంలో రాజ్యాంగబద్ధ సంస్థలు నిర్వీర్యమవుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. కొన్ని న్యాయస్థానాల తీర్పులు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని పేర్కొంటూ, ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం తనకు అనుకూలంగా ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను కూడా కేంద్రం ఇష్టానుసారంగా వినియోగిస్తోందని విమర్శించారు.



అడ్వకేట్ల సంక్షేమానికి ప్రాధాన్యం

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. న్యాయవాదులకు స్టైఫండ్ పెంపుతో పాటు వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తీసుకొచ్చామని పేర్కొన్నారు.

న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలపై నవంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలపై ఆ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 80 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులైన సామ రామ్మోహన్ రెడ్డి, సర్వోత్తమ్‌ను గెలిపించాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొని న్యాయవాదులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

చార్మినార్ సమీపంలో ూూఖణూ అధికారులతో కలిసి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు

పి. గౌతమి, ఐఏఎస్, కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ూూఖణూ) అడ్మినిస్ట్రేటర్, హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలో ూూఖణూ అధికారులతో కలిసి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్దార్ మహల్ పరిరక్షణ పనులు, ముర్గీ చౌక్ మరియు మచిలీ కమాన్ అభివృద్ధి పనులను ఆమె తనిఖీ చేశారు.

హైదరాబాద్ అక్టోబర్

24 జన తెలంగాణ



ఈ తనిఖీ సందర్భంగా, చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతాల్లో చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు, ప్రతిపాదిత అభివృద్ధి చర్యల అమలు తీరును పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. అలాగే, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సౌకర్యం మరియు వినియోగానికి అనుగుణంగా ఈ పనులను వీలైనంత త్వరగా, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 25, 2026

2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు అవసరమైన అన్ని పనులు చేపట్టాలి

పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు
మంథనిలోని ప్రముఖ ఆలయాల సందర్శన
మంథని పుష్కర ఘాట్ వద్ద ఏర్పాట్ల పురోగతిని
పరిశీలించిన పుష్కరాల ప్రత్యేక అధికారి డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్



పెద్దపల్లి అక్టోబర్ 24: జన తెలంగాణ

2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందస్తు ప్రణాళికతో అవసరమైన పనులన్నీ చేపట్టాలని పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.

శనివారం మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు హనుమంతరావు పరిశీలించారు.

ఈ సందర్భంగా పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు మాట్లాడుతూ,

పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల అభివృద్ధి, భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, రహదారులు, రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా స్నానఘట్టాలు, రాకపోకల మార్గాలు, అవసరమైన ఇతర సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. చేపట్టాల్సిన పనులను గుర్తించి, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి, అవసరమైన అనుమతులు పొందుతూ పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

అనంతరం పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథనిలోని గౌతమేశ్వర స్వామి ఆలయం, ఓంకారేశ్వర స్వామి ఆలయం, సురబందేశ్వర స్వామి ఆలయం, మహాలక్ష్మి ఆలయం, లక్ష్మీనారాయణ ఆలయాలను సందర్శించారు.

ఆలయాల పరిస్థితి, భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,సీఈ దుర్గాప్రసాద్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ , తహసీల్దార్ ఆరిఫో ద్దీన్, ఈఓ రాజ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖకు మారణా యుధాల కలవరం..

ఎక్సైజ్ శాఖకు ఆయుధాల కోసం ప్రతిపాదనలు.. గంజాయి డ్రగ్స్ తో పాటు పిస్తోళ్లు, రివాల్వర్ల లభ్యత.
రెండు కేసుల్లో గంజాయి, రివాల్వర్ స్వాధీనం.





హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

ఎక్సైజ్ శాఖ పరిధిలో నిత్యం జరుగుతున్న దాడుల్లో గంజాయి, డ్రగ్స్ తో పాటు మారణాయుధాలు పట్టు బడడం సిబ్బందిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

నిన్న రాజేంద్రనగర్ లో, మొన్న భద్రాచలం పాల్వంచలో రెండు దాడుల్లో రివాల్వర్, పిస్తోళ్లు, బుల్లెట్లు, పట్టుబడుతుండడం తనిఖీలు చేసే సిబ్బందితో పాటు అధికారులను విస్మయానికి గురిచేస్తుంది.

గంజాయి డ్రగ్స్ స్మగ్లర్లు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఆయుధాలతో పక్కదారులు తొక్కుతున్నారా..? అనే అనుమానం అందరిలో కలుగుతుంది.

ఇలాంటి పరిస్థితుల్లో పోలీస్ డ్రెస్ తప్ప చేతిలో ఆయుధాలు లేకుండా దాడులకు ముందుకు వెళ్లాలంటే సిబ్బందిలో కొద్దిపాటి జంక్ తో పాటు భయం కూడా చోటు చేసుకునే అవకాశం ఉంది.

రాజేంద్రనగర్ లో...

రాజేందర్ నగర్ పరిధిలోని అత్తాపూర్ లో 6-98-1/లో ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు శుక్రవారం దూల్‌పేట్ ఎక్సైజ్ సీఐ లు ప్రవీణ్ కుమార్ రెడ్డి వెంకన్నలతో పాటు సిబ్బంది రాజేంద్రనగర్ ఎక్సైజ్ సీఐ నజీర్ భాష సిబ్బంది కలిసి మూకుమ్మడిగా దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో సర్దార్ రాజాసింగ్ అనే వ్యక్తి ఇంట్లో 1.5 కేజీల గంజాయి, 1.13 కేజీల గంజాయి పాపి పాపిట్రా లను పట్టుకున్నారు.

గంజాయితో పాటు ఒక రివాల్వర్ నాలుగు పిస్సోలు 5 రివాల్వర్ బుల్లెట్ లభ్యం అయ్యాయి.

హైదరాబాద్ నడి ఒడ్డున ఇలాంటి ఘటన వెలుగులోకి రావడం అన్ని వర్గాల లో భయంకరమైన చోటు చేసుకుంటున్నాయి.

ఆగస్టు 20న దావూద్ ఇబ్రహీం గ్రూప్ కు వ్యతిరేకమైన గ్రూప్ కేరళలో రవి పూజారి.

ఈ గ్యాంగ్ సంబంధించిన శ్యాంసుందర్ అనే వ్యక్తి హీరోయిన్ ను బెదిరించిన కేసులో జైలుకు వెళ్లాడు.

గంజాయి స్మగ్లింగ్ చేసే విశ్వం బల్ వ్యక్తి తో పరిచయ ఏర్పడింది.

ఇద్దరు ఒకేసారి జైలు నుంచి విడుదల కావడం జరిగింది.

ఒకరేమో గంజాయి అవసరాల కోసం.. మరొకరు దుబాయ్ నుంచి వచ్చిన మారణాయుధాలను తీసుకొని రావడానికి కారులో బయలుదేరారు.

బీహార్ లో మారునాయిదాలను తీసుకొని ఒరిస్సాకు వెళ్లి గంజాయిని తీసుకొని తిరిగి వస్తున్న క్రమంలో..

ఒరిస్సా ప్రాంతం నుంచి 106 కేజీల గంజాయిని కూడా తీసుకొని వ్యానులో లోడ్ చేసుకొని.. కారులో ఇద్దరు నిందితులు పైలెట్గా ముందుకు సాగుతున్నారు.

గంజాయి రవాణా అవుతుందనే సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ సీఐ రమేష్ సిబ్బంది భద్రాచలం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ఒక కారు పట్టుబడింది.

ఆ కారులో ఉన్న ఇద్దరుని విచారించిన అనంతరం మా వెనుక మరో వ్యాన్ లో గంజాయి వస్తుందని చెప్పారు.

కారు పట్టుబడింది అనే సమాచారం మేరకు గంజాయి వేణు పాల్వంచ వరకు చేరుకొని అక్కడ ఇద్దరి కోసం వేచి చూస్తున్న క్రమంలో ఎక్సైజ్ పోలీసులు వచ్చి వ్యాన్ పట్టుకున్నారు.

పాల్వంచలో వాహనాన్ని పట్టుకొని అందులో తనిఖీలు చేయగా 106 కేజీల గంజాయి లభ్యమయింది.

వీటితోపాటు తనిఖీలో ఒక పిస్తోలు, 5 రివాల్వర్లు, 40 బుల్లెట్లు, 12 ఖాళీ మ్యాగ్జిన్ పట్టుబడ్డాయి.

ఈ కేసులో రూ. 56 లక్షల గంజాయి పట్టుబడింది.

ఇలాంటి ఘటనలు ఎక్సైజ్ సిబ్బందికి విసురుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎక్సైజ్ సిబ్బందికి ఆయుధాలు ఇస్తానని ప్రకటించడం జరిగింది.

ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడానికి అధికారుల నుంచి అవసరమైన సమాచారాన్ని తీసుకొని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి హరికిరణ్ ప్రభుత్వానికి ఎక్సైజ్ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపించడానికి చర్యలు చేపట్టారు.

ఇలాంటి ఘటనలపై

పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా కలిసి సాగితే కలిసి ముందుకు సాగితే మంచి ఫలితాలు అంది వస్తాయని పలువురు నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

ఏది ఏమైనా హైదరాబాదులో గంజాయిస్ స్మగ్లర్ల దగ్గర మారణాయుధాలు లభించడంపై పోలీస్ శాఖ, ఈగల్ టీమ్స్, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా ప్రణాళికతో ముందుకు సాగితే మరిన్ని మంచి ఫలితాలు వస్తాయని అందరూ భావిస్తున్నారు.

ఇప్పటి వరకు 23 వేల దరఖాస్తులు

మాజీమంత్రి ,బి ఆర్ ఎస్ ఎల్పీ ఉప నేత తలసాని శ్రీనివాస యాదవ్ ప్రెస్ మీట్



హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు కోసం హైదరాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 23 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయనీ అన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ చాలా తప్పు అని తెలిపారు

గత ఎన్నికల్లో ఓటు వేసిన తర్వాత మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం ఎందుకని చాలా మంది అడుగుతున్నారు ?

లేనిపోని ఇబ్బందులు పెట్టి ఇబ్బందులు తీసుకురావడం దురదృష్టకరం

రేపట్నుంచి ఓటర్ల నమోదు ఉధృతంగా తీసుకోవాలని నిర్ణయించాం అని

పట్టభద్రులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

రేపు, ఎల్లుండి నియోజకవర్గాల వారీగా విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తాం అని పేర్కొన్నారు

సోమవారం సీఈఓను కలిసి ఉన్న ఇబ్బందులను వివరిస్తాం

సీఎం, ప్రభుత్వం సరిగ్గా ఉంటే ఇంత తక్కువగా ఎందుకు ఓటర్ల నమోదు ఎందుకు జరుగుతుంది?

చేతగాని ప్రభుత్వం, పని చేయడం రాదు... అందుకే కరెంట్, నీటి సమస్య అని

ఇటువంటి పరిస్థితుల్లో ప్రతిపక్షం సలహాలు అయినా తీసుకోవాలి కదా.

కేసీఆర్ ను తిట్టడం తప్ప ఇంకేమీ లేదనీ

దరిద్రమైన పాలన వచ్చిన తర్వాతే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చింది

కరోనా సమయంలో కేసీఆర్ తీసుకున్న చర్యలను అందరూ ప్రశంసించారు, దేశం గర్వపడేలా చేశారన్నారు

కరెంట్, మంచినీరు ఉండదు అని ఇప్పుడు చెప్తున్నారు... ఆర్నెళ్లుగా మేము చెప్తున్నా పట్టించుకోలేదనీ

భగవంతుడు కూడా మిమ్మల్ని కాపాడలేరన్న అంశాన్ని గుర్తించాలి

కేసీఆర్ హయాంలో కరెంట్, తాగునీరు, సాగునీరు ఎలా వచ్చిందో ప్రజలు అందరికీ తెలుసు అని పేర్కొన్నారు

రైతులు, ప్రజల ఇబ్బందులు గాలికి వదిలేసి బూతు పురాణం అందుకుంటున్నారు

ఎక్కడైనా ముఖ్యమంత్రి క్షుద్రపూజలు అని మాట్లాడతారా?

బీఆర్ఎస్ అంటే భయం లేకపోతే ప్రతిసారి మా ప్రస్తావన ఎందుకు వస్తోందనీ

ఇలాగే కాలయాపన చేయండి... రెండేళ్ల తర్వాత ప్రజలు ఇంటికి పంపుతారు

ప్రభుత్వం ఇకనైనా అందరిని సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలనీ డిమాండ్ చేశారు

ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ,ఎమ్మెల్సీలు వాణీ దేవి ,దాసోజు శ్రవణ్ ,కార్పొరేషన్ మాజీ చైర్మన్లు క్రిశాంక్ ,గజ్జల నగేష్ ,అల్లే పురం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

క్రైమ్ ఫైట్ ప్రత్యేక దృష్టి సారించండి..

సైబరాబాద్ ఎక్సైజ్ అధికారుల సమీక్షలో డిప్యూటీ కమిషనర్ జై హరికిషన్ ఆదేశాలు.



హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

నా డ్యూటీ పేడు లిక్కర్ తో పాటు గంజాయి, డ్రగ్స్, ఇన్ లీగల్ లిక్కర్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ జే హరికిషన్ అన్నారు.

శనివారం ఆప్కారి భవన్ లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఖ వ స లు, ఈ ఎస్ లు సీఐలతో సమీక్ష నిర్వహించారు.

ప్రధానంగా ఎన్డిపిఎస్ కేసులో పెండింగ్ లో ఉన్నటువంటి కేసులపై చార్జీ వేసి నిందితులకు శిక్షలు పడడానికి అవసరమైనటువంటి చర్యలు చేపట్టి, షార్ట్ షి ట్ తయారు చేయాలని ఆదేశించారు.

దాడుల్లో పట్టుబడిన గంజాయిని డ్రగ్ను మద్యాన్ని వెంటవెంటనే డిస్పోజల్ చేయాలని అన్నారు.

పట్టుబడిన వాహనాలను వెంటనే వేలం వేయాలని సూచించారు.

సైబరాబాద్ పరిధిలో జరుగుతున్నటువంటి. నేరాలపై కూడా ప్రత్యేకంగా ఎన్ఫోర్స్మెంట్ టీమ్లు డిటిఎఫ్ టీమ్లతో పాటు ఎక్సైజ్ సిబ్బంది కూడా ప్రత్యేక దృష్టితో నిఘా పెట్టాలని అన్నారు.

వీటితోపాటు సైబరాబాద్ డివిజన్లో అవసరమైన రెవెన్యూ లక్ష్యాల మేరకు పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, శేర్లింగంపల్లి, కుత్బుల్లాపూర్ ఈ ఎస్ లు రాధాకృష్ణారెడ్డి ఆర్ ప్రవీణ్ తో పాటు ఏఎస్ లు సీఐలు పాల్గొన్నారు.

లాయర్ల ఫెటర్నిటీ చాలా కీలకమైనది

మంత్రి వివేక్ వెంకట్ స్వామి



హైదరాబాద్ అక్టోబర్ 34 జన తెలంగాణ

ప్రస్తుత రోజుల్లో చాలా ఇష్యూస్ కోర్టుకు వెళ్తున్నాయని, చాలా నిర్ణయాలు కోర్టు తీర్పుల ద్వారానే వస్తున్నందున లాయర్ల ఫెటర్నిటీ చాలా కీలకమైనదనీ అన్నారు

లీగల్ సెల్ చైర్మన్ ఆధ్వర్యంలో 31 జిల్లాల్లో 31 లాయర్స్ సెంటర్స్ ఏర్పాటు చేస్తే దీనివల్ల ప్రతి జిల్లా కేంద్రంలోనూ కొంతమంది అడ్వకేట్లకు పోస్టులు లభించే అవకాశం ఉంది

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లాయర్లందరూ గట్టిగా పోరాడి కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి చక్కని ప్రయత్నాలు చేశారన్నారు

మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు మరియు ఇతర పెద్దలు అందరితో చర్చించి, లాయర్లకు అనుకూలంగా ఉండే అంశాలను మేనిఫెస్టోలో పొందుపరిచేలా మంచి ఆలోచనతో ముందుకు వెళ్లడం జరుగుతుందనీ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, లాయర్ల పోస్టుల భర్తీ మరియు వారికి తగిన ప్రాధాన్యత కల్పించే విషయంలో కేబినెట్లో చర్చించి, నిజంగా పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన పోస్టులు దక్కేలా చూస్తాం

లాయర్ల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 9 జిల్లాల ముఖ్య నాయకులు, రాష్ట్ర పదాధికారుల సమావేశం



హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గారి అధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 9 జిల్లాల ముఖ్య నాయకులు, రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ భేటీలో పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్ , సహ ఇన్‌ఛార్జులు అభయ్ పాటిల్ రేఖా శర్మ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి ఎన్. మధుకర్ జీ, తెలంగాణ బీజేపీ సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా (సహ సంఘటన ప్రధాన కార్యదర్శి), పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తలను సమాయత్తం చేసి, ప్రజల్లోకి బలంగా వెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలకు వ్యతిరేకంగా బిజెపి చేపట్టిన 'లోక్‌తంత్ర బచావో – భీడ్‌తంత్ర హఠావో' ఉద్యమంపై ఈ సమావేశంలో చర్చించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పోకడలను తిప్పికొడుతూ క్షేత్రస్థాయిలో పోరాటాలు ఉధృతం చేయాలని నిర్ణయించారు.

నగరంలోని క్రికెట్ అకాడమీలో యువ క్రికెటర్లకు మహమ్మద్ అజారుద్దీన్ విలువైన సూచనలు



హైదరాబాద్, అక్టోబర్ 24: జన తెలంగాణ

తన బిజీ షెడ్యూల్ నుంచి కొంత సమయం కేటాయించిన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ శనివారం హైదరాబాద్‌లోని మిర్ అలీ క్రికెట్ అకాడమీని సందర్శించి, యువ క్రికెటర్లతో ముచ్చటించారు. తన సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌లో సంపాదించిన అనుభవాన్ని వారితో పంచుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి యువ క్రికెటర్లతో మాట్లాడి, బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఆటలోని వివిధ అంశాలపై విలువైన సూచనలు చేశారు. తమ ఆటతీరును మెరుగుపరుచుకోవడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, మైదానంలో మెరుగైన ప్రదర్శన కనబరచడం వంటి అంశాలపై యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేశారు.

భారత మాజీ కెప్టెన్‌గా, దిగ్గజ క్రికెటర్‌గా పేరొందిన అజారుద్దీన్ నుంచి పాఠాలు నేర్చుకునే అవకాశం రావడంతో యువ క్రికెటర్లు ఎంతో ఉత్సాహం చూపించారు. వారు పలు ప్రశ్నలు అడిగి, వివిధ రకాల బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలి, సమర్థవంతమైన బ్యాటింగ్ పద్ధతులను ఎలా అనుసరించాలి అనే అంశాలపై సలహాలు తీసుకున్నారు. తన విలువైన సమయాన్ని కేటాయించి, అనుభవాన్ని పంచుకున్నందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

త్వరగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమయస్ఫూర్తి, సాంకేతిక నైపుణ్యాలు క్రికెట్ మైదానంలోనే కాకుండా రోజువారీ జీవితంలోనూ కీలక పాత్ర పోషిస్తాయని అజారుద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా వివిధ బ్యాటింగ్, బౌలింగ్ పద్ధతులను ప్రదర్శించి యువ ఆటగాళ్లకు ప్రత్యక్షంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీలంకతో జరిగిన అండర్-19 క్రికెట్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అకాడమీ క్రీడాకారిణి ప్రతీక్షతో పాటు పలువురు యువ క్రికెటర్లు, అకాడమీ కోచ్ పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 25, 2026

అర్హులైన పేదలకు రెండు పడకల గదుల ఇండ్లను అందిస్తాం

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక.
లబ్ధిదారులకు శుభాకాంక్షలు
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ .

హైదరాబాద్ అక్టోబర్ 24 జన తెలంగాణ

అర్హులైన పేద, నిరుపేదలకు రెండు పడకల గదుల ఇండ్లను అందిస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2దీనఖ 223 మంది లబ్ధిదారుల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కార్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్, బహుదూర్పుర శాసనసభ్యులు మొహమ్మద్ మోబీన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా లతో కలసి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం పేద కుటుంబాలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని తెలిపారు.

మొదటి విడతలో ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు చొప్పున మొత్తం 5,500 ఇళ్లు నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. రాబోయే రెండేళ్లలో పేదలకు ఇళ్లు నిర్మించి అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

అలాగే గుడిసెలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లను కేటాయించే కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హతే ప్రామాణికంగా రాజకీయాలు, కులం, మతం వంటి భేదాలు లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో ఉపాధి ఒకచోట, నివాసం మరొకచోట ఉండటం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ దిశగా ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకొని ఉపాధి చోటనే ఇళ్లను చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

గతంలో నగరానికి దూరంగా నిర్మించిన ఇళ్లు ఉపాధి కేంద్రాలకు దూరంగా ఉండటంతో లబ్ధిదారులు వాటిలో నివసించలేక, ఇళ్లు ఖాళీగా ఉండి పాడైపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఎకరం భూమి రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు విలువ చేసే ప్రాంతాల్లోనైనా అవసరాన్ని బట్టి పేదల ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

లబ్ధిదారులు తమ నియోజకవర్గ పరిధిలోనే, ఉపాధి అవకాశాలకు దగ్గరగా నివసించేలా ఇందిరమ్మ అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి వేగవంతంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు.

బోనాల పండుగ నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా కార్యాచరణ అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.

ఇళ్లతోపాటు పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.

అలాగే అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డులు పొందని వారు దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఆధారంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతోపాటు, కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసే ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు.

పేద కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తూ, గతంలో ధనిక వర్గాలకే పరిమితమైన నాణ్యమైన బియ్యాన్ని పేదలకు కూడా అందుబాటులోకి తెచ్చామని అన్నారు.



నెలవారీ విద్యుత్ బిల్లుల భారం నుంచి పేద కుటుంబాలకు ఉపశమనం కల్పించేందుకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే తెలంగాణ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని గుర్తుచేశారు.

ఇప్పటివరకు మహిళలు సుమారు 400 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని, ఈ ప్రయాణాల ద్వారా దాదాపు రూ.1,300 కోట్ల విలువైన ప్రయోజనం మహిళలకు కలిగిందని మంత్రి పేర్కొన్నారు.

ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ అలాగే ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం, మహిళలకు వడ్డీలేని రుణాలు అందించడం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ ఎంతో ప్రాధాన్య తీస్తుందని మంత్రి స్పష్టం చేశారు .

దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.
అనాథ పిల్లలకి అండగా ప్రభుత్వం.
కోటి 58 లక్షల చెక్కు అందజేత
మంత్రి పొన్నం ప్రభాకర్.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అనాథ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తుకు గుర్తింపు కల్పించేందుకు యూడీఐడీ కార్డుల జారీ కార్యక్రమాన్ని కూడా చేపట్టామని చెప్పారు.

విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమం సహా వివిధ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 2300 యూ డి ఐ కార్డులు అలాగే ఇతర ధృవీకరణ పత్రాలను అందజేయటం జరిగిందని, వారి సంక్షేమానికి, సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యుడిఐ కార్డులను అనాథ పిల్లలకు అందచేసి ఉజ్వల భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

రాష్ట్రంలోని ఎల్ నినో పరిస్థితులను ప్రస్తావిస్తూ జల సంరక్షణ విద్యుత్ను పొదుపుగా వాడుకోవాలని మంత్రి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేసి, ఏ సమస్య తలెత్తినా వెంటనే స్పందించాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి వెల్లడించారు.

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఇటీవల ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి, రాబోయే కాలంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలపై సమీక్షించారని వివరించారు.

రాబోయే 8 నెలల్లో వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉందని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి వనరులను పొదుపుగా వాడుకోవాలని ఇలా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమవుతున్న ఎండల నేపథ్యంలో ముఖ్యంగా తాగునీటి లభ్యత విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఇప్పటికే ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని జరిగిందని పేర్కొన్నారు.

ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే పరిస్థితులకు సంబంధించిన శాస్త్రీయ వాతావరణ పరిణామమని, దీని ప్రభావం తెలంగాణ లేదా హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలపై ఉంటుందని వివరించారు.

ప్రస్తుతం ఆహార ధాన్యాల విషయంలో తక్షణ ఆందోళన అవసరం లేదని, ప్రజలకు సరిపడా ధాన్యం అందుబాటులో ఉందని, బియ్యం సహా నిత్యావసర సరుకుల సరఫరాకు ఇబ్బంది లేదని తెలిపారు.

తాగునీటి కొరత తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ను కూడా ప్రజలు పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ ప్రజలు నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మంత్రి కోరారు.

వర్షపు నీటిని భూమిలోకి ఇంకించేందుకు ప్రతి ఇంట్లోనూ వీలైనచోట ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు.

భూగర్భ జలాల పరిరక్షణ భవిష్యత్ తరాల నీటి అవసరాలకు ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు.

భూగర్భ జలాలు అడుగంటిపోతే 2 వేల అడుగుల లోతులో బోర్లు వేసినా నీరు లభించడం కష్టమవుతుందని గుర్తు చేశారు.

కృష్ణా, గోదావరి, మంజీరా, నదులతోపాటు హిమాయత్ సాగర్ వంటి వనరుల నుంచి నీటిని తీసుకువస్తున్నప్పటికీ, వర్షపు నీటిని స్థానికంగానే భూమిలోకి ఇంకించగలిగితే నీటి భద్రత మరింత మెరుగుపడుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు మొబీన్, కౌసర్ మోహియోద్దీన్ లను తమ నియోజకవర్గాల్లో ప్రజలకు నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపుపై విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి కోరారు.

రాబోయే రోజుల్లో వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని, ఇది ఏ ఒక్క వ్యక్తి లేదా స్థానిక యంత్రాంగం వల్ల ఏర్పడిన సమస్య కాదని, వాతావరణ పరిణామాలకు సంబంధించిన అంశమని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

నీటిని వృథా చేయకుండా వినియోగించడం, విద్యుత్‌ను సక్రమంగా ఉపయోగించడం, మొక్కలు నాటడం, ప్రతి ఇంట్లో వర్షపు నీటి సంరక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడం వంటి చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

నీటి సంరక్షణకు సంబంధించిన ముందస్తు చర్యలు సమర్థంగా అమలు కావాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారం అవసరమని మంత్రి స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో భూమి కలిగి ఉన్న అర్హులైన వారికి కూడా ఇళ్లను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.

ఇళ్లు, సన్నబియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు అల్పాహారం అందించడం వంటి కార్యక్రమాలు కూడా ప్రజల సంక్షేమం, భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ డాక్టర్ నారాయణ, ఆర్డీవోలు సాయిరాం, రామకృష్ణ, పిడి హౌసింగ్ కళ్యాణ్ చక్రవర్తి, సంబంధిత మండలాల తాసిల్దారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు!

భవాని కాలనీలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాల ముగింపు



నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మొగల్తూరు భవాని కాలనీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి నిర్వహించిన ఈ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేక అలంకరణ భక్తుల సందడి! నవరాత్రి ఉత్సవాల ముగింపు వేళ అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్ది భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి నామస్మరణతో భవాని కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



చిన్నారుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణ

గ్రామంలోని చిన్నారులు వివిధ వేషధారణలతో ఊరేగింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల సంప్రదాయ వేషాలు, వారి ఉత్సాహం చూపరులను ఆకట్టుకున్నాయి. నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలు భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా సాగాయి. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు అమ్మవారి ఊరేగింపు విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు సహకారంతో ఉత్సవాలు భక్తి భావాన్ని చాటుతూ ఆహ్లాదకరంగా ముగిశాయి. ఈ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

ఘనంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామం కాయగూరల మార్కెట్లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా ఉత్సవ కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిమజ్జన కార్యక్రమం జరిపారు. మొగల్తూరు గ్రామానికి చెందిన భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని నిమజ్జన కార్యక్రమంలో సాగనింపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన కుమారుల డ్యాన్సు భక్తులను గ్రామస్తులను పెద్ద ఎత్తున ఆకట్టుకున్నాయి.

పట్టణంలోని ప్రతి వార్డులో పసుపు(తెలుగుదేశం) జెండా రెపరెపలాడాలి : యొనుమల కేశవరెడ్డి



త్వరలో జరగబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మాచర్ల పట్టణంలోని 30వ వార్డులో టిడిపి సీనియర్ నాయకులు యొనుమల కేశవరెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి, వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తరపున వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మాచర్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి యొనుమల సుష్మా కేశవ రెడ్డి, 30వ వార్డు కి చెందిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అయిన షేక్ జానీ భాషా ను తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వార్డులోని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి అందిస్తారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి, అభివృద్ధి, సంక్షేమం గురించి వార్డు లోని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం కౌన్సిలర్ అభ్యర్థి అయిన షేక్ జానీ భాష ప్రచార కార్యక్రమంలో భాగంగా వార్డులోని గడపగడపకు ప్రజలతో చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ శాంతి నాయుడు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమెర అనంత రాములు, టిడిపి నాయకులు దుర్గాగుల ప్రసాద్, బూత్ ఇంచార్జి మస్తాన్ వలి, పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ మాజీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రసూల్. షేక్ జాన్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ నటువ రవి, నారాయణరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షురాలు కండె పార్వతి, బీసీ నాయకులు బాదం

ప్రపంచ పోలియో వ్యతిరేక దినోత్సవం



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యాధికారులు డాక్టర్ ఎమ్. శైలజ రాణి, డాక్టర్ వి. భవాని ల ఆధ్వర్యంలో 'ప్రపంచ పోలియో వ్యతిరేక దినోత్సవం' అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ పోలియో వ్యాక్సిన్ కనుగొన్న శాస్త్రవేత్త జోనాస్ సాల్క్ జన్మదినమైన అక్టోబర్ 24న ప్రతిఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. పోలియో వల్ల పిల్లల్లో అంగవైకల్యం ఏర్పడుతుందని, పుట్టిన ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వైకల్యం బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. అనంతరం ఆరోగ్య కేంద్ర సిబ్బంది "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాలతో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ వై.యస్. రాయుడు, పీహెచ్ఎన్ కె. ఆదిలక్ష్మి, కె. సుధాకర్, ఎన్. అనురాధ, స్టాఫ్ నర్స్ పి.నాగమణి, హెల్త్ అసిస్టెంట్లు పి.నందీష్, వి. సూర్య చంద్ర రావు, ఫార్మసీ ఆఫీసర్ ఎ. నగేష్, ఎంఎల్ ఎస్. మాధురి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27, 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

- పల్లపు ప్రాంతాల్లో నివసించేవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి
- మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దు
- మొగల్తూరు ఎమ్మార్వో ఫరూక్



ఈ నెల 27, 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొగల్తూరు తహసీల్దార్ ఫరూక్ సూచించారు. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం తుపాను ప్రభావం, వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

బలహీనమైన ఇళ్లలో నివసించేవారు జాగ్రత్త!

భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున తాత్కాలిక నివాసాలు, బలహీనమైన నిర్మాణాల్లో ఉంటున్న ప్రజలు ముందస్తుగా వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తహసీల్దార్ సూచించారు. వర్షాల సమయంలో పాత ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, ప్రమాదకర ప్రాంతాల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు

తుపాను ప్రభావం ఉండే అవకాశం నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకు



సముద్ర ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల సమయంలో ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ ఫరూక్ కోరారు. వర్షాలు, తుపాను ప్రభావం నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 25, 2026

కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం

●దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం పీఏపల్లి మండలంలోని అంగడిపేటలోని పార్టీ కార్యాలయంలో నేనావత్ తండా, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన యువకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని రవీంద్ర కుమార్ గుర్తుచేశారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ కోతలు, ట్రిప్పులు, తక్కువ వోల్టేజీ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు మోటార్లను పంచుకుని సాగునీరు అందించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతుబంధు పథకాన్ని కొనసాగించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు విషయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. రైతుబీమా విషయంలోనూ రైతులకు భరోసా తగ్గిందని అన్నారు. గతంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఏపీ ధరల భారం కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. కరెంటు, సాగునీటి సమస్యలకు ఎల్‌నినో వంటి కారణాలను చూపుతూ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదని రవీంద్ర కుమార్ అన్నారు. కృష్ణా నదిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని మోటార్లను పూర్తిస్థాయిలో నడపడం లేదని ఆరోపించారు. ఏఎంఆర్, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టులకు నీరు అందుతున్న సమయంలో తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలోని యాదాద్రి పవర్ ప్లాంట్‌తో పాటు ఇతర విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో వారి చదువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రవీంద్ర కుమార్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను నిరాశకు గురిచేశారని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కంటి వెలుగు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలను అమలు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పలు సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని, కళ్యాణలక్ష్మి చెక్కులు కూడా లబ్ధిదారులకు సకాలంలో అందడం లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. తెలంగాణలో వ్యవసాయం అభివృద్ధి చెందడానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన చెరువులు, చెక్‌డ్యామ్‌లు, సాగునీటి మౌలిక సదుపాయాలు కీలకంగా నిలిచాయని రవీంద్ర కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరాలని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, పెన్షన్లు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాల కంటే మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేసి చూపించాలని, హామీలను అమలు చేయలేని పక్షంలో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పాత రోజులు తిరిగి తెస్తామని చెప్పారని, ప్రస్తుతం ఎరువుల కోసం రైతులు క్యూలైన్లలో నిలబడటం, విద్యుత్ కోసం ఎదురుచూడటం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లగురి వల్లపు రెడ్డి,రెటీనేని ముత్యపు రావు, కటికనేని మాధవ రావు,సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, ఆడెపు నగేష్, దూదిపాల రాజేందర్ రెడ్డి, రమావత్ కిషన్, హన్మ నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,బొడ్డుపల్లి మహేందర్,మద సుధాకర్ గౌడ్, తాళ్ల విష్ణు,వంగల కృష్ణా రెడ్డి,గోలి గిరి,ఎర్ర యాదగిరి,దేపావత్ నరేందర్,రమావత్ శ్రీను,నిమ్మ విష్ణువర్ధన్ రెడ్డి,లోకేష్,రమావత్ దామోదర్, గిరి,వెంకటేష్,అనిల్,శివ,తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం నుంచి ఈటల రాజేందర్, మల్లారెడ్డి వైదొలగాలి

●డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం చూపని అఖిలపక్షంలో ఉండాల్సిన అవసరం లేదు -- సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావ



జవహర్‌నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు బాధిత ప్రజల పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కు, ఆరోగ్య భద్రత కోసం గత ఐదు నెలలుగా జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమానికి ప్రజల్లో పెరుగుతున్న మద్దతును సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి స్వాగతించారు. ప్రజల్లో పెరిగిన చైతన్యాన్ని చూసి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి పోటీపడి ఆమరణ నిరాహార దీక్షలు, సన్నాహక సమావేశాల ప్రకటనలు చేయడాన్ని ఆయన స్వాగతించారు.

మే 4న, ఆ తర్వాత మే 24న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాల ద్వారా డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి పరిష్కారం లభించలేదని షేక్ షావలి విమర్శించారు. ప్రజా సమస్యకు పరిష్కారం చూపని అఖిలపక్షంలో కొనసాగాల్సిన అవసరం ఎంపీ, ఎమ్మెల్యేలకు లేదని, వెంటనే ఆ బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఈటల రాజేందర్, మల్లారెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డు తొలగింపు కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉందని ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించిన నేపథ్యంలో, డంపింగ్ యార్డుకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన కీలక అనుమతులను ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు, బాధిత ప్రజల్లో నెలకొన్న భయాలు, అపోహలను తొలగించేందుకు ఎంపీ, ఎమ్మెల్యేలు నిజాయితీగా కలిసి పనిచేయాలని సూచించారు.

లేనిపక్షంలో ప్రజా సమస్యపై వారికి ఉన్నది నిజమైన ప్రేమ కాదని, కేవలం రాజకీయ మైలేజీ కోసమే ప్రకటనలు చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. బాధిత ప్రాంతాల ప్రజలు ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అదే సమయంలో ఏ నాయకుడికీ ప్రత్యేకంగా అనుకూలం కాదనే విషయాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించాలని అన్నారు.

ప్రస్తుతం రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డు ఎత్తివేతే స్థానిక ప్రజల తక్షణ అవసరమని, ఈ లక్ష్యంతో ముందుకు వస్తే ఎవరు నిరాహార దీక్ష చేపట్టినా ప్రజలు స్వాగతిస్తారని పేర్కొన్నారు. అయితే, విడివిడిగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను విభజించవద్దని హితవు పలికారు.

ధమ్మాయిగూడ జేఏసీ నుంచి జవహర్‌నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ వరకు, ప్రస్తుతం జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమంలో భాగస్వాములైన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌర ప్రజాస్వామిక ఉద్యమ నాయకులు, మీడియా ప్రతినిధులతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలని షేక్ షావలి కోరారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి సంయుక్తంగా పనిచేస్తూ డంపింగ్ యార్డు ఎత్తివేత

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి,

●రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,



గోదావరి పుష్కరాలు- 2027 లో భాగంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మండల తహసిల్దార్ రఫతుల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్, జిల్లా దేవాదాయ అధికారి రవి లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరావు, మాట్లాడుతూ గోదావరి పుష్కరాలలో భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసిందని, పుష్కర ఘాట్ల నిర్మాణం, ప్రధాన దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని తెలిపారు. బాసర ఆలయానికి 354 కోట్ల రూపాయలు కేటాయించగా, అందులో 324 కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులు కాగా, మిగిలిన సుమారు 30 కోట్ల రూపాయలు విరాళాల రూపంలో సమకూరనున్నాయని తెలిపారు. కాళేశ్వరం ఆలయానికి 198 కోట్ల రూపాయలు, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆలయానికి 276 కోట్ల రూపాయలు, ధర్మపురి ఉగ్ర నరసింహస్వామి ఆలయ నిర్మాణ, పునర్నిర్మాణ పనులకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దేవాలయాల అభివృద్ధితో పాటు పుష్కర ఘాట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు 1 వేయి కోట్ల రూపాయలు, ప్రధాన దేవాలయాల అభివృద్ధికి సుమారు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, కందకుర్తి, మంథని తదితర ప్రాంతాలలోని ఆలయాలు, ఘాట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేవాలయాలలో ఇప్పటికే సుమారు 40 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను పుష్కరాల నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను కాంట్రాక్టర్లు ప్రారంభించారని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారానికొకసారి సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని గూడెం గుట్ట ఆలయ అభివృద్ధికి 58 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అక్కడి రాతి నిర్మాణ పనుల కారణంగా కొన్ని పనులకు అదనపు సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, పుష్కరాల సమయంలో భక్తులకు దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఘాట్ల నిర్మాణానికి సంబంధించి తవ్వకం పనులు ప్రారంభమయ్యాయని, నీటిమట్టం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పనులు చేపడతామని తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా టెంట్ సిటీలు, పార్కింగ్ స్థలాలు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖకు అవసరమైన బడ్జెట్ కేటాయించామని, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహాల నిర్వహణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవస్థలను వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు.



పుష్కరాల సందర్భంగా గోదావరి తీరంలోని ప్రధాన ఘాట్ల వద్ద గోదావరి హారతి నిర్వహించడంతో పాటు భక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గోదావరి తీరంలోని 67 ఘాట్లకు కలిపి ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 5 నుంచి 6 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పుష్కరాల సమయంలో తాత్కాలిక వసతి, ఇతర సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సన్నద్ధమవుతోందని తెలిపారు. పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి తీరం వద్ద పుష్కర ఘాట్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని గోదావరి తీరం వద్ద కొనసాగుతున్న పుష్కర ఘాట్ పనులను జిల్లా కలెక్టర్, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్మన్ పెద్దింటి పద్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజ్మత్ అలీ లతో కలిసి పరిశీలించారు. పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని చెరువు వద్ద పర్యాటక ప్రాంత అభివృద్ధి అంశంపై పరిశీలించారు. పట్టణంలోని మదన పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదల, దేవాదాయ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూరారం నుంచి బి జె పి రాష్ట్ర కార్యవర్గానికి తక్కళ్లపెల్లి సంపత్‌రావు

నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవానికి గుర్తింపు



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి సంపత్‌రావు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండలానికి రాష్ట్రస్థాయి పదవి దక్కడంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో సంపత్‌రావుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన ఆయన గతంలో ఒకసారి ఉపసర్పంచిగా, మరోసారి గ్రామ సర్పంచిగా పనిచేశారు. గ్రామస్థాయి నుంచి రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ప్రజాసేవలో తనదైన అనుభవాన్ని సంపాదించుకున్నారు.

సూరారం గ్రామానికి చెందిన నాయకుడికి రాష్ట్రస్థాయిలో పార్టీ బాధ్యతలు లభించడం పట్ల గ్రామస్థులు, బీజేపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నియామకంతో సూరారం గ్రామానికి, ఎల్కతుర్తి మండలానికి గుర్తింపు లభించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన తక్కళ్లపెల్లి సంపత్‌రావుకు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.

విద్యుత్ ఆదాలో భాగంగా పాడుపు చర్యలు : ఎంపీడీవో సంకీర్త్.



రాబోయే రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందస్తు విద్యుత్ ఆదా చర్యలు చేపట్టిందని ఎంపీడీవో సంకీర్త్ ఒక ప్రకటన విడుదల చేశారు. దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా భవనాలలో ఏసీ లను అవసరాల నిమిత్తం వాడాలని , అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, కంప్యూటర్లను ఆపివేయాలని సూచించారు. ప్రతి ఆఫీసులో ఒక 'నోడల్ అధికారి'ని నియమించాలి. నీటి లీకేజీలను అరికట్టి, ట్యాంకులు నిండగానే పంపులను ఆఫ్ చేయాలని, అనవసరంగా మోటార్లు నడపరాదని పేర్కొన్నారు పగటిపూట వెలిగే వీధి దీపాలను గుర్తించి ఆపివేయాలి ఎక్కువగా ఎల్ ఈ డి లైట్లను వాడాలని తెలిపారు. స్టార్ రేటింగ్ ఉన్న సాధనాలు వాడాలని, వాడని సమయాల్లో ఛార్జర్లు, టీవీల స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీలులో సహజ గాలి, వెలుతురును ఉపయోగిస్తూ, బడి ముగిసే సమయానికి విద్యుత్ పరికరాలన్నీ బంద్ చేయాలన్నారు. సౌర విద్యుత్ ప్రోత్సాహం, ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ నియంత్రణ, వాట్సాప్/గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని అనవసర విద్యుత్ వినియోగాన్ని గుర్తించి చర్యలు చేపట్టి ఎంపీడీవో కార్యాలయానికి నివేదిక సమర్పించాలని తెలిపారు.

మెస్సి మూవీ టీమ్ చేతుల మీదుగా చందు నాయక్‌కు సన్మానం



చందు నాయక్ కార్యాలయంలో మెస్సి మూవీ టీం సభ్యులు మూవీలో ఒక సాంగ్ ని చూపించి మరియు మెస్సి మూవీ సినిమా స్టోరీని చందు నాయక్ కి వినిపించారు నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా నవంబర్ 13 కు రిలీజ్ కావున చందు నాయక్ కి మెస్సి మూవీ టీం సభ్యులు ప్రమోషన్ మరియు సపోర్టు కొరకు వారి కార్యాలయంలో ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు అనంతరం చందు నాయక్ మాట్లాడుతూ మెస్సి మూవీ సినిమా స్టోరీ ని వినడం జరిగింది పిల్లలు డ్రగ్స్ మత్తు పదార్థాలు మరియు మొబైల్ ఫోన్ లకు బానిసలై చదువు ఆటలకు దూరమై చెడిపోతున్న ప్రస్తుత పరిస్థితులో చదువుతోపాటు స్పోర్ట్స్ భవిష్యత్తును ఎలా మార్చగలదని ఈ సినిమా తెరకెక్కించిన కథ కావున దేవరకొండ నియోజకవర్గ కళాకారులు మరియు ప్రజలు మీ పిల్లలను ఈ సినిమాను చూపించి కొంతైనా స్పోర్ట్స్ పై అవగాహన కల్పించే విధంగా చూడాలని ప్రజలను చందు నాయక్ కోరారు కావున ఈ సినిమాని అందరూ చూసి ఆదరించాల్సిందిగా కోరారు మెస్సి మూవీ టీం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసి ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పిట్ల సిద్దు, అనిల్, నరేష్, మెస్సి

సీఎం రేవంత్ మహారాష్ట్ర పర్యటన..

కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

హైదరాబాద్: సోమవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) సమావేశం వాయిదా పడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల్లో వాటా, ఇతర అంశాలపై చర్చించేందుకు ఈ నెల 26న కేఆర్ఎంబీ 21వ సమావేశం ఏర్పాటు చేశారు. అయితే తుమ్మిడిహెట్టి విషయమై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే రోజు ముంబయి వెళ్తున్నందున... తాము కూడా వెళ్లాల్సి ఉంటుందని, బోర్డు సమావేశానికి హాజరు కావడం వీలు కాదని తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ తెలిపారు. ఈ మేరకు ఆయన కేఆర్ఎంబీకి లేఖ రాశారు. సోమవారం తలపెట్టిన సమావేశం వాయిదా వేయాలని కోరారు. తెలంగాణ విజ్ఞప్తి మేరకు సమావేశాన్ని వాయిదా వేసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... తదుపరి సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించింది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 25, 2026

రెబల్ స్టార్ ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్

'ఫౌజీ' పవర్‌ఫుల్ హిస్టారికల్ ఫైల్ నంబర్ 25 గ్లింప్స్ రిలీజ్- మార్చి19న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్

జన తెలంగాణ సినిమా

రెబల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ' 'ఫౌజీ'లో ఇంతకుముందెన్నడూ చూడని పాత్రలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. క్రియేటివ్ ఫిల్మ్‌మేకర్ హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా, టీ-సిరీస్ సమర్పిస్తోంది. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే టైటిల్, రిలీజ్ డేట్ పోస్టర్లతో ఈ ప్రాజెక్ట్ మంచి ఆసక్తిని రేకెత్తించింది. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ 'ఫైల్ నంబర్ 25' పేరుతో పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ పాత్ర , తెలివితేటలు, అసాధారణమైన మిషన్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను ఆవిష్కరించారు.



రెండో ప్రపంచ యుద్ధం నేపథ్యంలో సాగే ఈ గ్లింప్స్ 1942 మే 29న బెర్లిన్‌లో ప్రారంభమవుతుంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్, అడాల్ఫ్ హిట్లర్ మధ్య జరిగే చారిత్రాత్మక సమావేశాన్ని ఇందులో చూపించారు. భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటానికి జర్మనీ మద్దతును కోరుతారు నేతాజీ. దాదాపు రెండు శతాబ్దాల అణచివేత తర్వాత భారత్‌కు స్వాతంత్ర్యం సాధ్యమేనా అనే అంశంపై ఆసక్తికరమైన చర్చ మొదలవుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారత్ ఓడించగలదా అని హిట్లర్ ప్రశ్నించగా, స్వాతంత్ర్యం సాధించాలనే సంకల్పాన్ని ఎవరూ ఆర్పలేరని నేతాజీ గట్టిగా చెబుతారు.

సైనిక బలానికంటే ఇంటెలిజెన్స్ మరింత శక్తివంతంగా పనిచేయగలదని నేతాజీ చెప్పడంతో సంభాషణ ఆసక్తికరమైన మలుపు తిరుగుతుంది. తన వాదనకు బలాన్ని చేకూర్చేందుకు బ్రిటిష్ ఇంటెలిజెన్స్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఓ అసాధారణ భారతీయ ఆపరేటివ్ కథను ఆయన పరిచయం చేస్తారు. అత్యంత వ్యూహాత్మకంగా రూపొందించిన ఆపరేషన్ల ద్వారా ఈ వ్యక్తి బ్రిటిష్ సైనిక బలగాలను దారి మళ్లించడం, కీలక మిషన్లను అడ్డుకోవడం, వలస పాలకుల వ్యూహాలను పదేపదే చిత్తు చేయడం వంటి పనులు చేస్తున్నప్పటికీ, తన గుర్తింపును మాత్రం బయటపెట్టడం లేదని రివిల్ అవుతుంది.

ఈ పాత్రకు సంబంధించిన మరో ఆసక్తికరమైన అంశం అతని తెలివైన కమ్యూనికేషన్ వ్యవస్థ. భగవద్గీత స్ఫూర్తితో రూపొందించిన ఈ రహస్య కోడ్‌ను ఛేదించడం జర్మనీకి చెందిన ఎనిగ్మా కోడ్‌ను ఛేదించడం కంటే కూడా కష్టమని వివరిస్తారు. ఆ ఆపరేటివ్ ప్రభావం రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ, అతని అసలు గుర్తింపు ఏమిటో బ్రిటిష్ వారికి ఇప్పటికీ తెలియదని నేతాజీ వెల్లడించడం అతడిని నీడల్లో పనిచేసే ఓ బలమైన శక్తిగా నిలబెడుతుంది.

'ఫైల్ నంబర్ 25'లో అత్యంత ఆసక్తికరమైన ఘట్టాల్లో పాత్ర అసలు పేరు, ఐడెంటిటీకి సంబంధించిన అంశం ఒకటి. బ్రిటిష్ అధికారులకు 'ఫౌజీ'గా తెలిసిన ఈ సైనికుడి అసలు పేరు మాత్రం రహస్యంగానే ఉంటుంది. 1932 నుంచి వలస పాలకులకు కావాల్సిన వ్యక్తిగా ఉన్న అతడిని, తన మాతృభూమిని కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్న రెబల్ గా చూపించారు. ప్రస్తుతం ఆ రహస్య ఆపరేటివ్ కలకత్తాలో ఉన్నాడని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని కొనసాగిస్తున్నాడని నేతాజీ రివిల్ చేస్తారు.

గ్లింప్స్ చివర్లో ప్రభాస్ ఎంట్రీ అద్రిపోయింది. వలస పాలకులకు తలవంచడానికి నిరాకరించే రెబల్ సోల్జర్ గా ఆయన కనిపించారు. పెదవుల మధ్య సిగరెట్, చేతిలో భారీ తుపాకీతో ప్రభాస్ చూపించిన ఆగ్రహం, తిరుగుబాటు తత్వం పాత్రకు మరింత బలాన్ని చేకూర్చాయి. బ్రిటిష్ వారికి ఆయన విసిరే సవాల్‌తో గ్లింప్స్ అదిరిపోయింది. ఇందులో ప్రభాస్ నుంచి ఎలాంటి పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ యాక్షన్‌ను ఆశించవచ్చో ఈ గ్లింప్స్ రుచి చూపించింది.

'ఫైల్ నంబర్ 25' ప్రత్యేకత ఏమిటంటే.. కథానాయకుడి పాత్రను కేవలం శారీరక బలం, యుద్ధభూమిలో చూపించే వీరత్వానికే పరిమితం చేయకపోవడం. రహస్య ఆపరేషన్లు, ఇంటెలిజెన్స్ యుద్ధం, కోడ్ భాషలో సమాచార మార్పిడి, అసలు గుర్తింపును దాచిపెట్టడం వంటి అంశాలు కథలో ఉత్కంఠను పెంచుతున్నాయి. రెండో ప్రపంచ యుద్ధం నేపథ్యాన్ని భారత స్వాతంత్ర్య పోరాటంతో మేళవిస్తూ, విలక్షణమైన చారిత్రక నేపథ్యం, అసాధారణమైన కథానాయకుడితో 'ఫౌజీ' ఓ భారీ పీరియడ్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్నట్లు ఈ గ్లింప్స్ సూచిస్తోంది.

ప్రభాస్ కోసం హను రాఘవపూడి ఓ విభిన్నమైన పవర్ ఫుల్ పాత్రని రూపొందించారు. చారిత్రక అంశాలు, గూఢచర్యం, దేశభక్తి, భారీ యాక్షన్ సన్నివేశాలను కలిపి ఈ కథను తెరకెక్కిస్తున్నారు.

'ఫౌజీ'లో ఇమాన్వి కథానాయికగా నటిస్తున్నారు. సీనియర్ నటులు అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భానుచందర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా సుదీప్ ఛటర్జీ, సంగీత దర్శకుడిగా విశాల్ చంద్రశేఖర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా అనిల్ విలాస్ జాదవ్, ఎడిటర్‌గా కోటగిరి వెంకటేశ్వరరావు పనిచేస్తున్నారు.

'ఫైల్ నంబర్ 25' గ్లింప్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతూ, ఓ ఆసక్తికరమైన పీరియడ్ యాక్షన్ ఎపిక్‌ను చూడబోతున్నామని ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రం 2027 మార్చి 19న తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం, తమిళం, బెంగాలీ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

నటీనటులు: ప్రభాస్, ఇమాన్వి, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భానుచందర్

సాంకేతిక బృందం

రచన, దర్శకత్వం: హను రాఘవపూడి

నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్

సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ-సిరీస్

నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, భూషణ్ కుమార్

సినిమాటోగ్రఫీ: సుదీప్ ఛటర్జీ ×ూజ

సంగీతం: విశాల్ చంద్రశేఖర్

ప్రొడక్షన్ డిజైనర్: అనిల్ విలాస్ జాదవ్

ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు

సాహిత్యం: కృష్ణకాంత్

కొరియోగ్రఫీ: ప్రేమ్ రక్షిత్

కాస్ట్యూమ్ డిజైనర్లు: శీతల్ ఇక్బాల్ శర్మ, టి. విజయ్ భాస్కర్

వీఎఫ్ఎక్స్: ఆర్‌సీ కమల కన్నన్

పబ్లిసిటీ డిజైనర్లు: అనిల్-భాను

పీఆర్వో: వంశీ-శేఖర్

మార్కెటింగ్: ఫస్ట్ షో

విజయ్ ఆంటోని 'నాన్న కుట్టి' నుంచి 'నాన్నలా లోకములో' అంటూ సాగే ఎమోషనల్ సాంగ్

జన తెలంగాణ సినిమా

కంటెంట్ బేస్డ్ చిత్రాలతో విజయ్ ఆంటోని ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ ఉంటారు. ఆయన ప్రస్తుతం 'నాన్న కుట్టి' అంటూ మరోసారి ఆడియెన్స్‌ని మెప్పించేందుకు రెడీ అయ్యారు.జయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ము. మారన్ దర్శకత్వంలో ఈ చిత్రం రాబోతోంది. ఈ సినిమాకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీని నవంబర్ 20న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, సాంగ్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో బజ్‌ను పెంచేశాయి.

'నాన్నలా లోకములో' అంటూ సాగే ఈ ఎమోషనల్ సాంగ్ అందరినీ కదిలించేలా ఉంది. విజయ్ ఆంటోని బాణీ.. భాష్య శ్రీ సాహిత్యం.. మౌష్మీ నేహా గాత్రం ఈ పాటకు ప్రధాన ఆకర్షగా నిలిచింది. నాన్న గొప్పదనం చాటి చెప్పేలా సాగే ఈ పాట తెరపై కంటతడి పెట్టించేలా ఉండబోతోందని అర్థం అవుతోంది.

ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.

రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తించారు.

యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, భావోద్వేగ కథనం, హృద్యమైన సంగీతం, ఆకట్టుకునే స్క్రీన్‌ప్లేతో 'నాన్న కుట్టి' చిత్రం రానుంది. నవంబర్ 20న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



తారాగణం : విజయ్ ఆంటోని, ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు

సాంకేతిక సిబ్బంది:

రచయిత ఉ దర్శకుడు: ము. మారన్

నిర్మాత: మీరా విజయ్ ఆంటోని

సహ నిర్మాత: సర్వంత్ రామ్ క్రియేషన్స్ (రామాంజనేయులు జవ్వాజి)

సంగీతం: విజయ్ ఆంటోని

లిరిక్స్ : భాష్యశ్రీ

సినిమాటోగ్రఫీ: రాజీవ్ రాజేంద్రన్

ఎడిటర్: విజయ్ ఆంటోని

ప్రొడక్షన్ డిజైనర్: ఎ రాజా

కాస్ట్యూమ్స్: జి అనూష మీనాక్షి

ూ=ూ: సాయి సతీష్

విజయ్ శంకర్, సిరి చౌదరి, ఖయ్యూమ్ ప్రధాన పాత్రల్లో సంజన అన్నే దర్శకత్వంలో అన్నే క్రియేషన్స్ బ్యానర్ నిర్మిస్తున్న నూతన చిత్రం 'మిస్టర్ దెయ్యం' పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం

జన తెలంగాణ సినిమా

శౌర్య ఆర్య సమర్పణలో అన్నే క్రియేషన్స్ బ్యానర్ మీద వెంకట్ నిమ్మలపూడి, సింధు అన్నే నిర్మిస్తున్న నూతన చిత్రం 'మిస్టర్ దెయ్యం' ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. విజయ్ శంకర్, సిరి చౌదరి, ఖయ్యూమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి సంజన అన్నే దర్శకత్వం వహించనున్నారు. శుక్రవారం నాడు నిర్వహించిన పూజా కార్యక్రమానికి మంచు మనోజ్, అలీ, విజయ్ కనకమేడల, ఆర్పీ పట్నాయక్, పట్నం మహేందర్ రెడ్డి, రమేష్ పుప్పాల, సమీర్, చింటు, వీర శంకర్, రాజా వన్నెం రెడ్డి, విఎన్ ఆదిత్య, జ్యోత్స, లేబర్ కమిషనర్ గంగాధర్, కొరియోగ్రాఫర్ విజయ్ పోలకి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

ముహుర్తపు సన్నివేశానికి మంచు మనోజ్ క్లాప్ కొట్టగా, అలీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. విజయ్ కనకమేడల ఫస్ట్ షాట్‌కి డైరెక్షన్ చేయగా.. వీఎన్ ఆదిత్య, ఆర్పీ పట్నాయక్ స్క్రిప్ట్ అందజేశారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం

సంజన అన్నే మాట్లాడుతూ .. 'మా 'మిస్టర్ దెయ్యం' సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులందరికీ థాంక్స్. నా ప్రయాణంలో మీడియా ఎప్పుడూ సపోర్ట్‌గానే ఉంటూ వస్తోంది. మా ఈ నూతన చిత్రం 'మిస్టర్ దెయ్యం'కి కూడా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

నటుడు ఖయ్యూమ్ మాట్లాడుతూ .. "మిస్టర్ దెయ్యం' టైటిల్ బాగుంది. ఈ చిత్రంలో మంచి పాత్రను పోషించబోతోన్నాను. ఎప్పటిలానే నన్ను, నా ఈ మూవీని ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.

విజయ్ శంకర్ మాట్లాడుతూ .. "మిస్టర్ దెయ్యం' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఇలాంటి అద్భుతమైన సంస్థలో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. సంజన గారు ఈ మూవీని అవుట్ అండ్ అవుట్ కామెడీ చిత్రంగా రానుంది. ఇది వరకెన్నడూ చూడనటువంటి హారర్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇదొక బెస్ట్ హారర్ మూవీగా నిలుస్తుంది' అని అన్నారు.



సిరి చౌదరి మాట్లాడుతూ .. "మిస్టర్ దెయ్యం' మూవీ ఓపెనింగ్‌కి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నవంబర్ మొదటి వారంలో చిత్రీకరణ ప్రారంభం కానుంది. మా సినిమాను ఇలానే సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

పింగ్ పాంగ్ సూర్య మాట్లాడుతూ .. "మిస్టర్ దెయ్యం' అందరినీ భయపెడుతూ, నవ్వించేలా ఉంటుంది. సంజన గారితో ఇది వరకు నేను పని చేశాను. ఈ సినిమా అందరినీ అలరించేలా ఉంటుంది' అని అన్నారు.

నటీనటులు : విజయ్ శంకర్, సిరి చౌదరి, ఖయ్యూమ్, పింగ్ పాంగ్ సూర్య తదితరులు

టెక్నికల్ టీం

బ్యానర్ : అన్నే క్రియేషన్స్

సమర్పణ : శౌర్య ఆర్య

నిర్మాతలు : వెంకట్ నిమ్మలపూడి, సింధు అన్నే

దర్శకురాలు : సంజన అన్నే

కెమెరామెన్ : బాబు కె. రావు

న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో 'రాయవలస' సందడి.. విశ్వక్ సేన్ చేతుల మీదుగా మా ఊరు రాయవలస సాంగ్ రిలీజ్



జన తెలంగాణ సినిమా

రేసన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై గోపి కృష్ణ జయంతి నిర్మించిన 'రాయవలస' చిత్రానికి రాధిక జయంతి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో కార్తీక్ జయంతి, శ్రీష నులు హీరో హీరోయిన్లుగా నటించగా, ప్రముఖ నటులు అనితా చౌదరి, రవివర్మ, జయప్రకాష్, కాశీ విశ్వనాథ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫస్ట్ సింగిల్‌గా విడుదలైన 'రింగుడు రింగుడు' ఆంధ్రా జానపద ఫోక్ సాంగ్ సోషల్ మీడియాలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రముఖ గాయకులు ధనుంజయ్, సాహితీ చాగంటి ఆలపించిన ఈ పాట ఇప్పటికే 12 లక్షలకు (1.2 వీఅశ్రీశ్రీఅశీఅ) పైగా వ్యూస్‌తో దూసుకుపోతోంది.

తాజాగా మాస్ కా దాస్ విశ్వక్ సేన్ చేతుల మీదుగా ఈ సినిమా సెకండ్ సింగిల్ 'మా ఊరు రాయవలస' పాటను విడుదల చేశారు. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న 'నాటు నాటు' పాటను ఆలపించిన ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఈ పాటను పాడటం మరో విశేషం.

ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం విశ్వక్ సేన్ మాట్లాడుతూ .. 'రాయవలస' కంటెంట్ బాగుంది. సాంగ్ గొప్పగా ఉంది. రాహుల్ అద్భుతంగా పాడాడు. అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

ఆంధ్రా పల్లెటూరి జానపద పాట న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వరకు చేరుకుంది. డెబ్యూ హీరో, డెబ్యూ డైరెక్టర్ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పిస్తూ, అమెరికాలోని ప్రఖ్యాత న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ బిల్‌బోర్డ్‌పై 'రింగుడు రింగుడు' పాట విజువల్స్‌ను ప్రదర్శించడం విశేషంగా నిలిచింది. తొలి సినిమాకే ఇలాంటి వినూత్న ప్రమోషన్స్‌తో రాయవలస టీమ్ ఇండస్ట్రీలో ప్రత్యేకంగా నిలిచే ప్రయత్నం చేస్తోంది.

అర్జున్ బాల సంగీతం అందించగా, రాఖీ కథను అందించారు. కిట్టు సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ ఎడిటర్ గ్యారీ బీహెచ్ ఈ చిత్రానికి ఎడిటింగ్ చేశారు. పల్లెటూరి నేపథ్యంలో ప్రేమ, స్నేహం, కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాల కలయికతో తెరకెక్కిన 'రాయవలస' డిసెంబర్ 11న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

కాల్పుల ఘటన.. రూ.9 కోట్లకు ఫ్లాట్ అమ్మేసిన నటుడు

బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్ (ఎఅస్త్రవతీ ూష్ట్రతీశీటట) ముంబయిలో తనపై జరిగిన కాల్పుల ఘటన తర్వాత ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. ముంబయిలోని తన అపార్ట్‌మెంట్‌ను ఆయన రూ.9 కోట్లకు అమ్మేశారు. అక్టోబర్ 18న టైగర్‌పై కాల్పులు జరగ్గా.. సరిగ్గా నాలుగు రోజుల తర్వాత (అక్టోబర్ 22న) ఈ ఫ్లాట్ లావాదేవీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడం గమనార్హం.

ఏం జరిగింది?

అక్టోబర్ 18న జుహు ప్రాంతంలోని ఓ ఫుట్‌బాల్ మైదానం నుంచి కారులో వెళుతుండగా.. ముగ్గురు దుండగులు బైక్‌పై వచ్చి టైగర్ కారుపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో టైగర్‌కు స్వల్ప గాయాలు కాగా.. ఆయన డ్రైవర్, ఉమేశ్ అనే ఓ అభిమాని తీవ్రంగా గాయపడ్డారు. దుండగులు మరో బాలీవుడ్ స్టార్‌ను టార్గెట్ చేశారని, అక్కడ భద్రత ఎక్కువగా ఉండటంతో ప్లాన్ మార్చి టైగర్‌పై దాడికి పాల్పడ్డారని పోలీసుల విచారణలో తేలింది.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775